ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

డిసెంబర్ 24, 2006

Entered

కాఫీ నుంచి క్యాటరింగ్ దాకా

హ్యాపీ బర్త్‌డే

(24.12.2006 నుంచి 30.12.2006 వరకు)

ఎం. పవన్‌కుమార్
డిసెంబర్-24
అనిత-పోశెట్టి
మంగల్‌పాడు-నిజామాబాద్

కె. లావణ్య
6సం॥, డిసెంబర్-25
లక్ష్మి-త్రినాథరావు
ఇలిసిపురం-శ్రీకాకుళం

కె. అంజు
1సం॥, డిసెంబర్-26
నంద-రంగారెడ్డి
పులిగిల్ల-నల్లగొండ

వి. గోపాలకృష్ణ(సోను)
8సం॥, డిసెంబర్-25
శ్రీలక్ష్మి-సుబ్బారావు
మలక్‌పేట్-హైదరాబాద్

ఎ. శ్రీలాస్య(అమ్ములు)
5సం॥, డిసెంబర్-26
బాలమణి-బాలరాజు
సిద్దిపేట-మెదక్

జి. సాయి ఆశ్రిత
2సం॥, డిసెంబర్-27
పద్మ-శ్రీనివాస్
ఆల్వాల్-హైదరాబాద్

షయెరా
3సం॥, డిసెంబర్-27
అమ్రిన్-అక్బర్
విజయవాడ-కృష్ణా

కె. ఉషాసాయిశ్రీ
డిసెంబర్-27
మాలతి-రామకృష్ణ
పాలకొల్లు-ప॥గో॥

పి. నవీన్‌కుమార్
4సం॥, డిసెంబర్-27
దానమ్మ-నరసింహారావు
పొదిలి-ప్రకాశం

ఆశాకిరణ్
డిసెంబర్-27
సులోచనమ్మ-వెంకటప్ప
వి.కోట-చిత్తూరు

కె. సన్ని
1సం॥, డిసెంబర్-28
లత-జగన్‌మోహన్
కె.బి. దొడ్డి-రంగారెడ్డి

బి. శశాంక్
సైదమ్మ-కిషన్
రావినూతల-ఖమ్మం

యం.కోవెల
పార్వతి-కృష్ణ
గొందిపర్ల

ఎం.డి. అమూల్
డిసెంబర్-24
షకోరీ-యాకూబ్‌పాషా
వర్ధన్నపేట-వరంగల్

కె. సోని(సౌమ్య)
3సం॥, డిసెంబర్-29
పద్మ-నర్సింహ
మిర్‌ఖాన్‌పేట్-రంగారెడ్డి

ఎ. గౌతం
డిసెంబర్-29
స్వాతి-రాజ్‌కుమార్
ఆమన్‌గల్లు-మ॥నగర్

కె. కీర్తన
5సం॥, డిసెంబర్-30
కాత్యాయిని-ఫణిరాజారావు
అనంతపురం

వి. సాయి నివేదిత
పద్మలత-నరేందర్
రాంనగర్-కరీంనగర్

గీతిక
శ్రీవల్లి-ప్రకాష్
తిరుపతి-చిత్తూరు

శర్వాణి
2సం॥, డిసెంబర్-2004
లావణ్య-శ్రీనివాస్
వరంగల్

షేక్ ఆఫ్రిన్
3సం॥, డిసెంబర్-25
కౌసర్-సుభాని పాషా
ఖమ్మం

స్వయం ప్రతిపత్తి కలిగించాలి

మన అతిథి గురించి...

పేరు	:	డాక్టర్ గుండ్లపల్లి రెజీనా
పుట్టిన తేదీ	:	3.5.1948
విద్య	:	ఎం.ఎ., బి.ఇడి., పి.హెచ్.డి.
వృత్తి	:	తెలుగు రీడర్, రచయిత, మేరిస్ స్టెల్లా కళాశాల, విజయవాడ
నచ్చిన వ్యక్తులు	:	మథర్ థెరిస్సా, కిరణ్‌బేడీ
నచ్చని అంశం	:	లోపల ఒకమాట, బయట ఒకమాట చెప్పడం
అవార్డులు	:	మద్రాసు తెలుగు అకాడమీ ఉగాది పురస్కార్ ఢిల్లీ తెలుగు అకాడమీ ఉగాది పురస్కార్ కళాస్రవంతి అవార్డు ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు
అలవాట్లు	:	పుస్తకాలు చదవడం, కథలు రాయడం.

తెలుగు భాష మనుగడ కోసం ప్రభుత్వమూ, ప్రజలూ పూనుకోవాలి. తెలుగు భాషకు స్వయం ప్రతిపత్తి కలిగించాలి. చిన్ననాటినుండే పిల్లలతో శతక పద్యాలు, పెద్దబాలశిక్ష వంటి పుస్తకాలు చదివించాలి. కానీ నేడు ఆంగ్ల భాషమీద వ్యామోహం రోజురోజుకూ పెరుగుతోంది. దీనితో తెలుగు మాట్లాడేవారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. ఇటీవల తిరుపతిలో జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించటం శుభపరిణామం. రాష్ట్రంలోని ప్రధానమైన పట్టణాలన్నింటిలోనూ మహాసభలు పెట్టి తెలుగు భాష ఔచిత్యాన్ని నేటి యువతరానికి తెలియజేయాలి. పాఠ్యాంశ ప్రణాళికలను విజ్ఞానయుతంగా, ప్రామాణికంగా నేటి తరానికి ఉపయోగపడే విధంగా మార్పు చేయాలి. పాఠ్యాంశాల్లో దోష రహితమైన ఉచ్చారణ ఉండాలి. ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాలు, అన్నిటిలోనూ తెలుగులో బోర్డులు ఉండాలి. కోర్టు తీర్పులు తెలుగులోనే ఉండాలి. ఇలా ఉండడం వలన వాది, ప్రతివాదులకు సులభంగా అర్థమవుతుంది. భాష భ్రష్టుపట్టకుండా చూడాలి.

రెజీనా

ఈ సంచికలో...

టపా ... 2

సెన్సూ కామన్ సెన్సు ... 4

సలహాలు ... 5

ఇంటి సంగతులు ... 6

క్యాంపస్ ఛాట్ 10

సినిమా కబుర్లు ... 11

బాలనేస్తాలు ... 12

అట్టమీది కథ ... 14

ఇంకా...

ఇలా వుందామా... 7

ఈర్ష్య అవసరమా?

సీరియల్ 8

తెలుగుగడ్డ



కథ 18

అంతిమ తీర్పు 'ఆమె'దే

అవీ...ఇవీ ... 20

చల్తే... చల్తే ... 21

మనసా... తెలుసా ... 22

విజ్ఞానవీచిక 23

కొత్త పుస్తకాలు ... 24



ఉపయుక్త సమాచారం

అట్టమీది కథ 'సెల్లులో ఏముందీ...' ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. సెల్‌ఫోన్ కొత్తగా ఉపయోగించేవారికి ఎంతో ఉపయుక్త సమాచారాన్నందించారు. సెల్‌ఫోన్‌లకు సంబంధించిన ప్రాథమిక సమాచారం ఈ రచన ద్వారా లభించింది. ప్రత్యేక పేజీలోని కార్టూన్లు అలరింపజేశాయి. 'చల్తే... చల్తే' శీర్షికతో రాజ్‌కపూర్‌ను మా జ్ఞాపకాలలో నిలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో వస్తున్న నూతన విశేషాలన్నీ చక్కగా అందజేస్తున్నారు. తెలంగాణా శకుంతలగారి కబుర్లు చదువుతోంటే పరోక్షంగా ఆవిడ్ని కలుసుకున్న భావన కలుగుతోంది. 'నువ్వు నేను' చిత్రంలో ఆమె నటన సూర్యకాంతాన్ని తలపింపజేసిందంటే అతిశయోక్తికాదు. ఇంకా సెన్సూ కామన్‌సెన్స్, క్యాంపస్‌ఛాట్ వంటి ఇతర శీర్షికలన్నీ బాగున్నాయి. స్వీయనియంత్రణ వారి క్రమశిక్షణను ప్రతిబింబింపజేస్తుంది. [illegible] విషయాన్ని తెలియజేసిన ప్రతాపరెడ్డిగారిని ఈ వారం అతిథిగా కలుసుకోగలగటం హర్షదాయకం.

– సుభాష్‌చంద్రబోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం

కలర్‌ఫుల్‌గా ఇస్తే...

ప్రతివారమూ మీరందించే స్నేహ అంటే మాకు చాలా ఇష్టం. ఇందులోని అన్ని శీర్షికలూ చాలా బాగుంటున్నాయి. చిన్నారులకోసం హ్యాపీబర్త్‌డే, కలంస్నేహం, బాలనేస్తాలు, చిన్నారి చిత్రకారులు వంటి శీర్షికలు ఇస్తున్నందుకు ధన్యవాదాలు. వీటితోబాటు కొత్త శీర్షికలూ ఇస్తే బాగుంటుందని అనుకుంటున్నాం. సంక్రాంతి దగ్గరికొస్తోంది కాబట్టి 'ముగ్గులపోటీ' శీర్షికను పెడితే బాగుంటుంది. వీటితోబాటు కథల పోటీ, ఇంకా మరెన్నో కొత్త శీర్షికలు ఇస్తే ఆసక్తికరంగా ఉంటుంది. సెంటర్‌స్ప్రెడ్ కలర్‌ఫుల్‌గా ఇస్తే ఆకర్షణీయంగా ఉంటుంది.

– యం సంతోష్‌నాయక్,
తిరుమలగిరి, నల్లగొండ

సున్నితంగా...

'ఇలావుందామా'లోని పసిహృదయాలు కథనం చదివైనా చీటికీ మాటికీ చిన్న పిల్లలను హింసించే తల్లిదండ్రులు తప్పక మారితీరాలి. తెలిసీతెలియని పిల్లలు చిన్న తప్పుచేస్తే పెద్దలు సున్నితంగా దండించాలేగానీ దారుణంగా కొట్టకూడదు. మొక్కను చిన్నప్పటినుంచే వంచాలి. నిజమే! కానీ, ఆ మొక్కను పలువంకర్లు పోయేవిధంగా తయారుచేయరాదు. పెద్దపెద్ద శిక్షలు విధించి వారి సున్నిత హృదయాలను క్షోభపెట్టరాదు. వారి తప్పులను మన్నించి, కాస్త ప్రేమాభిమానాలను కురిపిస్తే పిల్లలు ఉత్తమ వ్యక్తులుగా తయారవగలరు అనటంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. 'తెలుగుగడ్డ' సీరియల్ ఎర్రగడ్డలాగా ఘాటుగా సాగుతోంది. తెలంగాణా శకుంతల కబుర్లు తేజోవంతంగా వున్నాయి.

– ఎస్ రమాశేఖర్‌రెడ్డి, కడప

అతిశయోక్తి కాదు.

చంటిపిల్లలనుండి వయసు పైబడినవారి వరకు ఎదురయ్యే అతిమూత్రమనే సమస్యకు డాక్టర్ ఉపేంద్రకుమార్‌గారు రాసిన వైద్యవిషయాలు ఆకట్టుకున్నాయి. అలాగే 'జీనాయహా మర్నాయహా...', 'న్యాయసలహాలు', 'సినిమాకబుర్లు', 'బాలనేస్తాలు'... ఇలా ఒకటేమిటి ప్రజాశక్తి ఆదివారం 'స్నేహ' మా ఇంటిల్లిపాదికీ స్నేహపాత్రమైందే అంటే అతిశయోక్తి కాదు.

– యర్రమోతు ధర్మరాజు,
ధవళేశ్వరం

కృతజ్ఞతలు

స్నేహ 10-12-2006 నాటిఅనుబంధంలో కవర్‌స్టోరీ 'సెల్లులో ఏముందీ?!' కథనంలో అందించిన వివరాలు విజ్ఞానదాయకంగా వున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సెల్‌ఫోన్‌రంగంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. దశాబ్దకాలం కిందట కేవలం హోదాను సూచించే ఈ సెల్‌ఫోన్... నేడు సామాన్యమానవుడికి సైతం అత్యవసర వస్తువుగా మారింది. గతంలో ల్యాండ్‌ఫోన్ ఉందంటేనే గొప్పగా భావించేవారు. నేడు సెల్‌ఫోన్ ప్రతిమనిషీ అంటిపెట్టుకుని ఉండి, అత్యవసర సాధనంగా మారింది. శ్రావ్యమైన సంగీతంతో కూర్చినటువంటి రింగ్‌టోన్స్ నేటియువతను ఆనందడోలికల్లో ముంచెత్తుతున్నాయి. మొబైల్‌ఫోన్‌ల వల్ల నష్టాలూ ఉన్నాయి. గంటలతరబడి సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ నేటి యువత తమ విలువైన కాలాన్ని, డబ్బును వృథాచేస్తున్నారు. ఈ సెల్‌ఫోన్ ద్వారానే ఫ్యాక్షనిస్టులు ఎదుటివారిని మట్టుబెట్టడానికి వ్యూహరచనలు చేస్తున్నారు. ఏదేమైనా ఈ సెల్‌ఫోన్‌ను కనిపెట్టినవారికి మనందరం కృతజ్ఞతలు తెలుపుకోవాలి.

– సారెడ్డి రామచంద్రారెడ్డి, యాడికి, అనంతపురం

పజిల్స్ ప్రవేశపెట్టండి

స్నేహ అనుబంధం మమ్మల్నందర్నీ అలరించింది. పిల్లలు, పెద్దలు పాల్గొనే సాహితీ పజిల్స్ ప్రవేశపెట్టండి. కవితలు, మినీకవితలకు ఒకపేజీ కేటాయించగలరు. ఇంటిసంగతులులో చిన్నపిల్లల్ని పనుల్లో పెట్టుకోవడం మానవత్వం కాదని చక్కగా చెప్పారు. తమ పిల్లలు చిన్న పని చేస్తే చేతులు కందిపోతాయోమోనని బాధపడే తల్లిదండ్రులు పనిపిల్లలూ తమ పిల్లల్లాంటివారేనని భావించరెందుకో...? 'ఇలా ఉందామా' శీర్షికలో రాసినట్లు పిల్లలు తప్పుచేస్తే పశువును కొట్టినట్లుకొట్టే కొందరు తల్లిదండ్రులు, పెద్దలు ఆ పద్ధతిని మార్చుకోవాలి. లేతమనసులను గాయపరిచే హక్కు ఎవరికీ లేదు. బాలల హక్కులు ఎన్నో ఉన్నా అన్ని చట్టాలూ కాగితాలకే పరిమితమతున్నాయన్నారు. ఇది నిజమే! 'ఆడపిల్ల – అలక్ష్యం' కథ బాగుంది. ఆడపిల్ల పట్ల చులకనభావంతో వ్యవహరించే పెద్దలకిది గుణపాఠం. క్యాంపస్‌ఛాట్‌లో ఇచ్చిన మెకానికల్ 'ట్రీట్‌మెంట్' నేటియువతకు తగినదే. తెలంగాణా శకుంతలగారు చెప్పిన కబుర్లు బాగున్నాయి.

– కలువకోట మురళీధరస్వామి, జగిత్యాల, కరీంనగర్

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	రూ.
రూ.130/-	రూ.170/-	రూ.210/-	510/-

రూ. 150/-కే

ఇవన్నీ!

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

- కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3914

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

సెన్సూ కామన్ సెన్సు

రుక్మిణి

మిథ్యా గౌరవం



నేనింట్లోకి అడుగుపెట్టేసరికి మా బావగారు తన కొడుక్కు అంటే నా సనిన్లాకు గాట్టి క్లాసు పీకుతున్నాడు. నన్ను చూసి రెచ్చిపోయాడు. వాడి నడ్డిమీద ఒక్కటి చరవనే చరిచాడు.

"చూడ్రా... వీడి వేషాలు... 'ఒక్క మార్కువస్తే పాసైపోయేవాడిని... ఛ... ఛ...' అంటూ తనకు తానే సముదాయింపొకటి. హాయిగా 'ఫేలయ్యానూ' అనో 'గోవిందా కొట్టిందీ...' అనో ఏడిస్తే వీడి కిరీటం ఊడిపడుతుందా? ఛ...ఛ..."

ఇదీ మా బావగారి ప్రిస్టేజి ప్రొబ్లెం. కాసేపటికాయన మటమటలాడుతూ వెళ్లిపోయాడు. ఎంతైనా ఆయనగారిలో 'అభిజాత్యం' హెచ్చు అనుకుంటూ "ఫెయిలయ్యానని చెప్తే ఏం పోయిందోయ్" అన్నాను.

వాడు నన్ను రుసరుసా చూశాడు. "చాలు... నాతోబాటు మరో నలభైమంది తప్పారు. ఎవడికీ పదిమార్కుల కన్నా ఎక్కువరాలేదు. నేను ఒకే ఒక్క మార్కులో తప్పాను. ఆ సంగతి గుర్తించాలి, గుర్తుంచుకోవాలి" అదీ వాడి గొప్పదనం!

రాత్రి మా ఆవిడతో ఈ విషయం చెబితే "అవునూ... వాడన్నదాన్లో తప్పేంటి.. అయినా ఒక్కమార్కేగా" అని తేలిగ్గా తీసిపారేసేసరికి, నేను ఆలోచనలో పడ్డాను.

మనలో చాలామంది ఇలాంటి 'గౌరవాన్ని నిలుపుకునే మిథ్యాలోచనలు' చేస్తారు. ఇవి తమను తాము తృప్తి పరచుకోడానికే తప్ప మరెందుకూ పనికిరావు. గౌరవం అనేది పెద్ద ఫీలింగు. కొనుక్కునేందుకు అది మార్కెట్లో దొరకదు కదా. అది మన వ్యక్తిత్వాన్నీ... ఆచరణనూ... మంచితనాన్నీ బట్టివస్తుంది. అవిలేనివారికి (లేవంటానికి అహం అడ్డు) ఈ మిథ్యా ముసుగు తప్పనిసరి. దాన్ని ఇట్టే గుర్తుపట్టవచ్చు. దాంతో విలువ తరిగి మరింత అభాసుపాలవుతారు. అయితే ఈ జబ్బు చాలామందిలో ఉంటుంది. సునిశితంగా పరిశీలిస్తేగాని దాన్ని కనిపెట్టడం కష్టం.

మా ఆవిడ ఏదైనా ఫంక్షనుకు వెళ్లేముందు బట్టల బీరువానంతా కెలికిపారేస్తుంది. చీర, జాకెట్టు మ్యాచింగు.. అదోపెద్ద సర్కసు. ఒళ్లు మండిపోతుంది.

"ఏమే.. నువ్వు అందంగా ఉంటావు. నీకీ బట్టల రంధి ఎందుకే?" అంటాను.

"చోద్యం! బట్టల్లేకుండా వెళ్తారా ఎవరైనా? పైగా... నలుగురూ వస్తారు. కాస్త మంచి చీర కట్టుకుంటే మీకే గౌరవం!"

"నా వెధవ గౌరవం నాకుంటుంది. నువ్వు ప్రదర్శించే ఆ చీరలతో నాకు గౌరవం వస్తుందనుకుంటున్నావా?" అరుస్తాను నేను.

ఆవిడ అందంగా మూతి మూడు వంకర్లు తిప్పుతుంది. దీన్నే 'ప్రదర్శన' అంటాను నేను.

మాపక్క అపార్టుమెంటులో ఒక విచిత్రమానవుడున్నాడు. బ్యాంకు ఉద్యోగి. ఆ యువకుడి తరహాయే వేరు. ప్రతివిషయంలోనూ ఈ 'మిథ్యా గౌరవం' కోసం పెనుగులాడుతూ ఉంటాడు. అతని అపార్టుమెంటుకూ బస్టాండుకూ మధ్యదూరం రెండు ఫర్లాంగులు మాత్రమే! అయినా ఆయనగారు ఆటోను కేకేస్తాడు. పెద్ద లగేజీ ఉంటుందా అంటే అదీ కాదు. "అరె... ఈ కాస్తదూరానికే ఆటో ఎందుకండీ... దండగ" అని నేను కొత్తలో చాలా ఆశ్చర్యంగా అడిగాను. అతను అదోలా "ప్రిస్టేజీ... ప్రిస్టేజీ" అని వింతగా నవ్వుతాడు. తర్వాత తన విలాసపు బ్రీఫ్‌కేసుతో ఆటోలో ఆసీనుడౌతాడు. వీళ్లకు శ్రమవిలువా... దాని గౌరవం తెలీదు. మరోసారి ఓ గమ్మత్తు జరిగింది. నన్ను అప్పుడతను గమనించలేదు. అతడికి పరిచయం ఉన్న ఒక ఆటోవాలా అతన్ని 'ఏ ఆఫీసులో పన్జేస్తున్నారు సార్' అని మాటవరసకు అడిగాడు.

"బ్యాంకులో... అడ్మినిస్ట్రేషన్" అని ఠీవిగా సమాధానం చెప్పాడు. నేను నోరెళ్లబెట్టాను. బ్యాంకులో పన్జేసేది నిజమే! అయితే 'బ్యాంకు నిర్వాహణకు ఒక ప్రత్యేకమైన శాఖ ఉంటుందా? ప్యూన్నుండి వాచ్‌మన్.. క్యాషియర్.. మేనేజర్ అందరిదీ 'నిర్వహణ'లో భాగస్వామ్యమేగదా... ఎవరిపని వారిది. 'ఫాల్స్ ప్రిస్టేజీ' ఈ రూపంలోనూ దొరుకుతుంది.

ఇలాంటి వారి శాతం ఈ మధ్యన పెరుగుతోంది. పోటీ ప్రపంచంలో ఇదో రకమైన తృప్తి! దీన్ని అంతగా అసహ్యించుకోవాల్సిన పనిలేదు. కాస్తంత సానుభూతిగా... విశాలంగా ఆలోచించి, అంతగా తృప్తి కలగకపోతే మనలో మనం నవ్వుకుంటే సరి! కానీ మనలో ఇలాంటి 'జబ్బు'లేదని రూఢిగా తేల్చుకున్న తర్వాతే సుమా!

మా అన్నయ్యకంటే నేనే పెద్దవాణ్ణి!

మా అమ్మానాన్నలకు నేను పుట్టినతేదీ సరిగా గుర్తులేదు. మా స్కూలు టీచర్ తనకు తోచిన తేదీని నా పుట్టిన తేదీగా నమోదుచేశారు. అదే స్కూల్ రికార్డుల్లో వుంది. 'నాకు రెండు సంవత్సరాలు ఎక్కువ వయసు రాశారు, దయచేసి తగ్గించి రాయండి...' అని ఆ టీచర్‌ను అడిగాను. అప్పుడతను 'మార్చడానికి వీలవదు, ఏమీకాదు... ఫో' అన్నారు. మార్చి, 1992లో ఎస్ఎస్‌సి ప్యాసయ్యాను. ప్రస్తుతం నేను డిగ్రీ పూర్తి చేశాను. 'పుట్టిన తేదీ సరిగా లేకపోతే భవిష్యత్తులో సమస్యలొస్తాయి' అని స్నేహితులు చెప్పారు. నాకూ అలాగే అన్పిస్తోంది. అందువల్ల పుట్టిన తేదీ మార్పించుకోవడం ఎలా సాధ్యమవుతుందో ఓ లెక్చరర్ ద్వారా తెలుసుకున్నాను. ఆయన కోర్టుద్వారా తగ్గించుకోవాలని చెప్పారు. కోర్టుకెళ్లడం అంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అది తప్ప వేరే మార్గం ఏదైనా ఉందా?

ఎస్ఎస్‌సి సర్టిఫికేట్ ప్రకారం, నా పుట్టిన తేదీ **05-04-1976**. మా అన్నయ్య పుట్టిన తేదీ **06-04-1976**. పై తేదీల ప్రకారం చూసినట్టయితే మా అన్నయ్యకంటే నేను ఒకరోజు పెద్దవాణ్ణి. మా తాతగారు చనిపోయిన ఒక నెలరోజులకు నేను పుట్టానని మా తల్లిదండ్రులంటున్నారు. దీని ప్రకారం నేను **1978**లో జన్మించాను. ప్రస్తుతం పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నాను. వయసు ఎక్కువగా ఉండడం వల్ల కొన్ని ఉద్యోగాలకు అనర్హుణ్ణవుతున్నాను. దయచేసి వయసు తగ్గించుకునే మార్గాన్ని చూపి, నాకు సహకరించగలరు.

గోపి, మహబూబ్‌నగర్

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది
9848994240

మీరు ఎస్.ఎస్.సి. బోర్డు అధికారుల్ని, జిల్లా విద్యాధికారిని బాధ్యులుగా చేసి మీ దగ్గరున్న సివిల్ కోర్టులో దావా వేయాల్సి ఉంటుంది. మీ అన్నగారి సర్టిఫికెట్ ద్వారా మీరు మీ పుట్టినతేదీ తప్పని రుజువు చేసుకోవచ్చు. మీరు కోర్టు ఖర్చులు భరించేస్థితిలో లేకపోతే, మండల లేదా జిల్లా న్యాయ సేవాసమితివారిని సంప్రదించండి. కోర్టు ఆవరణలోనే వారి ఆఫీసులుంటాయి. వారిని సంప్రదిస్తే, మీకు న్యాయం జరుగుతుంది.

పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు
న్యాయ సంబంధమైన
ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం
చేయాలో పాలుపోక
సతమతమవుతున్నారా? అయితే వెంటనే
ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.
న్యాయవాది
శ్రీ జి.ఎల్.నరసింహారావు
తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.
మా చిరునామా:
ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం,
ఫ్లాట్ నెంబర్: 1,
అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

ఇంటి సంగతులు

ఇంద్రగంటి జానకీబాల

నామకరణం

సత్యవతమ్మకు మనవరాలు పుట్టబోతోంది. ఇక ఆమె కంగారుకు అడ్డూఆపూ లేదు. అర్జంటుగా ఒక అద్భుతమైన పేరును ఎంపిక చెయ్యాలి అనుకుంటూ ఒక పేర్ల పుస్తకం తీసుకొచ్చింది. పూజిత, రజిత, హర్షిత, శ్రియ, శ్రేయ, నేహ, శ్వేత, పల్లవి, పావని, త్రిష, నిష, ఉష, ఆశ, అరుణ, అపర్ణ, రాధ, మాధవి, శోభ... ఎన్నోపేర్లు. ఆమె ఆలోచనలో పడింది. ఇరుగుపొరుగు కొన్ని పేర్లు రాసిచ్చారు. దగ్గరి మిత్రులు ఫోనుచేసి మరీ కొన్ని పేర్లు సూచించారు. ప్రతిపేరునూ ఆమె శ్రద్ధగా రానుకుంది. పక్కఫ్లాట్‌లోని పార్వతి వచ్చి "అన్నీ ఆడపిల్లల పేర్లే చెప్తున్నారు. ఒకవేళ పిల్లాడు పుడితే" అంది. సత్యవతమ్మ ఆమెవైపు జాలిగా చూసి "అయ్యో పిచ్చిదానా! పుట్టబోయేది ఆడపిల్లేనని స్కానింగ్‌లో తెలుసుకున్నాం తల్లీ" అంది. పార్వతి తెల్లముఖం వేసింది "ఆడపిల్లయినా ఇంత ఆనందంగా వున్నారంటే గొప్పే" అందామె ఏం చెప్పాలో తోచక.

ఒక పాతకాలపు స్నేహితురాలు ఫోనుచేసి "ఏమే సత్తీ, లలితాసహస్రనామాలు చూస్తే అద్భుతమైన పేర్లు దొరుకుతాయి" అంది.

"అవన్నీ పాతపేర్లే..." అంది సత్యవతి.

సీత, అనసూయ, పార్వతి, లక్ష్మి, సరస్వతి, సత్యవతి, సావిత్రి, సుబ్బలక్ష్మి, సూర్యకాంతం, సువర్ణ, కామేశ్వరి, కనకదుర్గలాంటి పేర్లు ఇప్పుడెవరూ పెట్టుకోవడం లేదనీ, జానకి, దేవకి, సులోచన, సుశీల, వాణి, రాణిలాంటి పేర్లు మధ్యరకంగా ఓ మాదిరిగా వుంటాయనీ తేల్చింది సత్యవతి. పోగుచేసిన పేర్లన్నీ ఒకటికి పదిసార్లు పరిశీలించింది. ఏది మంచిదో తేల్చుకోవడం కష్టంగావుంది. ఇందులో చిన్న రాజకీయమూ వుంది. అల్లుడు, వాళ్లమ్మగారూ కలిసి పుట్టబోయే పిల్లకు ఇప్పటికే పేరు నిశ్చయించేసి ఉంటే ఇక తన శ్రమ వృథానే. అందుకే తాను అనుకున్న పేర్లు రెండుమూడు ముందుగానే చెప్పేయ్యాలి. అందుకే ఆమెకు ఈ కంగారు. అన్ని పేర్లలోనూ శ్విత్ర అనే పేరు చాలా కొత్తగా అనిపించింది. ఇంతవరకు ఎవ్వరూ పెట్టినట్టు లేకపోవడంతో కాస్తంత గర్వంగా అనిపించింది.

కూతురికి కాన్పయింది. ముందుగా ఊహించినట్టుగానే ఆడపిల్ల పుట్టింది. "ఇదిగో మీ ఇంట్లో ఎవరికీ వత్తులు పలకడం రాదు. అందుకని నే చెప్పినట్టు చెయ్యి. సాదాగావుండే పేర్లు పెట్టు" అని సలహా ఇచ్చింది చిన్ననాటి స్నేహితురాలు. "అంటే" అంది సత్యవతి అర్థంకాక.

"రాధ అని పెట్టి రాదా, రాదా అంటే బాగుండదు. శోభ, మాధవి అని పెట్టి శోబా, మాదవీ అంటే వినేందుకు బాగుండదు" అని కాస్తంత గర్వంతో చెప్పింది. సత్యవతికి ఒళ్లు మండింది. మొత్తానికి శ్విత్ర అనే పేరు ఎవ్వరూ పెట్టినట్టు కనిపించలేదు. కాస్త చదువుకున్న పెద్దమనిషిని పిలిచి, ఈ పేరుకి అర్థమేంటని అడిగింది. ఆయనెంతో ఆలోచించి, "నాకేం తెలియటం లేదమ్మా, చూసి చెప్తాలే" అంటూ వెళ్లిపోయాడు. సత్యవతమ్మ చూపించిన పేరు చాలామందికి నచ్చింది. కొందరేమో "ఆ... పేరుకి అర్థం వుండాలా? వినడానికి అందంగా వుండాలిగానీ" అన్నారు.

"నిజమే! పలకడానికి కాస్త సులువుగా వుంటే అదేచాలు" అని మరికొందరు వత్తాసు పలికారు. తీరా పేరుపెట్టే రోజున వాళ్లమ్మగారి పేరు పిల్ల పేరులో కలపాలన్నాడు అల్లుడు. "ఇదేమిటి పాతతరం కబుర్లు" అంది సత్యవతమ్మ. "అమ్మకి పాతతరమేవిటీ..." అంటూ వెక్కిరించాడు. సత్యవతమ్మ కూతురు "అయితే మా అమ్మపేరు తగిలించి ఒక కొత్తపేరు సృష్టిద్దాం" అంది. ఆమె పేరు సుందరి, ఈమె పేరు సత్యవతి. సత్యసుందరి అని చెప్తే వాళ్లమ్మగారి పేరే ముందుగా వుండాలని అల్లుడు ఆజ్ఞాపించటంతో 'సుందరసత్య' అని నిర్ణయించారు. పేరు ఎబ్బెట్టుగా వున్నప్పటికీ అనగాఅనగా అదే అలవాటవుతుందనీ, వినగావినగా అదే బాగుంటుందని తీర్మానించారు. మొత్తానికి ఆ పసిదాని పేరు ఇద్దరు ముసలాళ్లనీ ముడిపెట్టింది. నామకరణసమయానికి ఆ పెద్దాయన గుండెలవిసిపోయేలా పరుగెట్టుకొచ్చాడు.

"అమ్మా సత్యవతమ్మగారూ, ఈ పేరు పనికిరాదని చెప్పడానికే పరిగెత్తుకొచ్చాను" అన్నాడతను.

"ఏమిటండీ అంత కంగారు?"

"కంగారే మరి...!! శ్విత్ర అంటే బొల్లిమచ్చ అని అర్థంట" అన్నాడు. సత్యవతమ్మ నిర్ఘాంత పోయింది. వెంటనే సర్దుకుంది. గండం గడిచినట్లు ఊపిరి పీల్చుకుని "మా అల్లుడు వాళ్లమ్మ పేరు పెట్టమన్నాడు. మా అమ్మాయి నా పేరూ కలపమంది" అంది.

"సమస్య తీరిపోయింది" అన్నాడాయన.

"సత్యసుందరి పాతగా వుంటుందని 'సుందర సత్య' అని పెట్టాం" అని చెప్పింది సత్యవతమ్మ. కొత్తదనం కోసం పరితపించిపోతున్నట్లు ఫోజుపెట్టి.

ఇలా బృందమా...

వి. నాగరత్న

ఈర్ష్య అవసరమా?

"**అ**బ్బబ్బా... ఈవిడగారు ఎవరు పిల్చినా తగుదునమ్మా అంటూ వెళ్ళి పాడ్తూ వుంటుంది..." అంటూ పెదవి విరిచింది శకుంతల.

"అలా ఎందుకు తీసివడేస్తావు? కావ్యగొంతు బాగుంటుంది, అందుకే చాలామంది ఆమెని పిలుస్తారు" అని బదులిచ్చింది లత.

"ఆ.. గొప్పేలే... పాడుతా తీయగా అని ఓ ప్రోగ్రామొచ్చేది గుర్తుందా... ఆ కార్యక్రమమే లేకుంటే ఆవిడెవరికీ తెలిసేది కాదు" కాస్త చిరాగ్గా అంది శకుంతల.

"ఎవరు, ఎవరికి పరిచయం కావాలన్నా ఏదో వారధి వుండాల్సిందేగా... పోనీ ఆ ప్రోగ్రామ్ కండక్ట్‌చేసి మంచిపని చేశారనుకుందాం... కావ్య అందరికీ పరిచయమైంది"

"నీ తరహా నాకేం నచ్చలేదు, ఆవిడేదో ఆశాభోంస్లేనో జిక్కీనో ఐనట్లు తెగ పొగుడ్తావే?"

"అన్ని అవకాశాలే వస్తే కావ్య కూడా అంత పేరూ తెచ్చుకోగలదు తెల్సా"

"అయితే ఇకనేం, నిర్మాతల్ని, దర్శకుల్ని కలిసి ఆవిడ్ని రికమండ్ చేయరాదా?"

లత ఫక్కున నవ్వి "నీకు కావ్య టోన్ నచ్చదా?" అనడిగింది.

ఏమీ బదులివ్వకుండా "టీ తెస్తానుండు" అంటూ చిరాగ్గా అక్కణ్ణించి వెళ్ళిపోయింది శకుంతల.

అసలు విషయమేమంటే లత, శకుంతల, కావ్య ముగ్గురూ కూడా ఒకే కాలేజ్‌లో చదివారు. డిగ్రీ పూర్తయ్యాక ఎవరి దారులు వాళ్ళవయ్యాయి. కావ్యకి ఇప్పుడిప్పుడే గాయనిగా గుర్తింపు వస్తోంది. అడపాదడపా సినిమాల్లోనూ ప్లేబ్యాక్ సింగర్‌గా పాడుతోంది, కొన్నిసార్లు డబ్బింగ్ చెప్తోంది.

లత ఎల్లెల్బీ చేస్తోంది. 'ఆడపిల్ల అడ్వొకేటేంటి?' అని ఎందరు నిరుత్సాహపరచబోయినా లత కుంగిపోలేదు. 'నా శక్తేంటో నాకు తెల్సు.. నన్ను నేను ప్రూవ్ చేసుకుంటాను' అని ఛాలెంజ్ చేసింది. శకుంతల విషయానికొస్తే ఆమెక్కూడా పాటలు పాడాలని తెగ సరదా.. కానీ గొంతు పీలగా వుంటుంది. గమకాలు పలకవు. ఆ మాట ఇతర్లెవరైనా చెప్పబోతే విపరీతమైన అసహనం చూపిస్తుంది. 'మీ మొహంలే... మీకేమైనా టేస్టుండి ఏడిస్తేగా' అని కోపగించుకుంటుంది. దాంతో రోజూ పాడదుగా... ఎప్పుడో ఒకసారి పాడినపుడు వినేసి ఊరుకుంటే పోలా అనుకుని ఎవరూ కామెంట్ చేయడంలేదు.

లతకు బాగానే అర్థమైంది, తనకు అవకాశాలు రాలేదనే ఉక్రోషంకొద్దీ కావ్యను విసుక్కుంటోందని. శకుంతలలో ఈ అవలక్షణం మినహాయిస్తే ఇతరత్రా మంచిదే గనుక లత ఆమెతో స్నేహాన్ని కొనసాగిస్తోంది. స్నేహమంటే ముఖస్తుతులు, మంచి విషయాలే కాదు లోపాలు, బలహీనతలగురించి కూడా చర్చించుకోవాలని నమ్ముతుంది లత.

టీ కప్పు అందించి ఎదురుగా కూర్చున్న శకుంతలను ఉద్దేశించి "అవునూ, పీజీ పూర్తయ్యాక నువ్వేం చేద్దామనుకుంటున్నావు?" అనడిగింది లత.

"నాకు అన్నిటికంటే సంగీతమే ఇష్టమని నీకు తెల్సుగా లతా... అందుకే వోకల్ అండ్ ఇన్‌స్ట్రుమెంట్ రెండూ నేర్చుకుంటున్నాను.

"మనకి ఇష్టమైనవాటిని మనం నేర్చుకోవాల్సిందే... ఎంజాయ్ చేయాల్సిందే... కానీ..."

"ఏంటి కానీ?"

"నీక్కోపం రాదంటేనే చెప్తాను"

"నీమీద నాకెందుక్కోపం, నువ్వు నా ఫ్రెండువి..."

"థాంక్యూ... కానీ ఇది నిజంగా కోపం వచ్చే విషయమే"

విడ్డూరంగా చూసి "అయినా ఏమీ అనన్లే చెప్పు" అంది.

"నీకు కావ్యమీద ఎందుక్కోపం వచ్చిందో ఎనలైజ్ చేసి చెప్పనా?... అదో రకమైన జెలసీ..."

"తనమీద నాకెందుకు జెలసీ?" రోషంగా అంది.

"ప్లీజ్... ఇరిటేట్ అవకుండా కొంచెం కూల్‌గా విను... సెకెండియర్ ఏన్యువల్ ఫంక్షన్లో మీరిద్దరూ విడివిడిగా పాటలు పాడారు. కావ్యకు ప్రైజొచ్చింది... అప్పుడు మొదటిసారి చూశాను నీ కళ్ళలో ఈర్ష్యలాంటిది..."

"దిసీజ్ టూమచ్... నువ్వు నన్ను ఇన్సల్ట్ చేస్తున్నావు"

"ఎంతమాత్రం కాదు, నీలో వున్న ఒక చిన్న వీక్‌పాయింట్‌ని నీకు తెలియజేస్తున్నాను. ముందు పూర్తిగా విను... ఆనక ఒకేసారి తిట్టిపోద్దుగాని... చూడు శకూ! ఇప్పుడు నీకేదో నీతిసూత్రాలు చెప్పబోతున్నానా? రేపు అడ్వొకేట్‌గా ప్రాక్టీస్ మొదలెట్టాక నాకంటే గొప్పగా వాదించే లాయర్లెందర్ని చూసి కుళ్ళుకుంటానో... వాళ్ళు గెలవకుండా వుండాలని ఎన్ని కుట్రలు పన్నుతానో..." అనేసరికి శకుంతల నవ్వకుండా వుండలేకపోయింది.

"... కాబట్టి ఈర్ష్య అనేది చాలా కామన్ లక్షణం... మనకంటే బాగున్నవాళ్ళని చూస్తే జెలసీ... మనమెందుకు ఆ స్థితిలో లేమని ఉక్రోషం... ఆ కోపంతోనే విసుక్కుంటాం. అది హద్దుమీరితే అవతలివ్యక్తికి కీడు చేసేవరకూ, ఇంకా దూరంవెళ్తే హత్య చేయించేవరకూ వెళ్తుంది. అంటే గోటితో పోయేదాన్ని గొడ్డలివరకూ తేవడమన్నమాట..."

"నువ్వు టూమచ్‌గా క్లాసు పీకుతున్నావు... నేనేం అంత హీనమైనదాన్ని కాను"

"ఎంతమాత్రం కాదు గనుకనే నీతో ఇంత స్నేహంగా వున్నాను. చెప్తే అర్థం చేసుకోగలవు గనుకనే చెప్పాను. కానీ ఒక్కమాట నిజం శకూ, ఎప్పుడైనా సరే, ఎవరైనా కానీ ఎందుకు ముందున్నారనుకుని.. అలా వెళ్ళేందుకు ప్రయత్నించాలిగానీ వాళ్ళు ఆగిపోవాలనో, వాళ్ళను పడదోయాలనో ఆలోచించకూడదు..." అంటోన్న లత దగ్గరికొచ్చి "చంపేస్తా జాగ్రత్త" అంది శకుంతల.

"ఆనక నువ్వే చింతిస్తావు, ఇంత మంచి ఫ్రెండును చంపానా అని" అంటూ నవ్వింది లత.



తెలుగుగడ్డ

గొల్లపూడి నారాయణరావు

గతవారం

దొంగబుడుగులో పడినవాళ్లెవరో అర్థంగాక పటేలు, జానకిరాంరెడ్డి ఆలోచనలో పడ్డారు. చివరికి తమవాళ్లే అయ్యుంటారని మోకులు, పగ్గాలు, మనుషులను తీసికెళ్ళి వారిని బయటికి తీయించే ప్రయత్నాలు మొదలెట్టారు.

(49 వ భాగం)

పావుగంట గడిచిపోయింది. బురదలోనున్న వారందరూ బయటపడ్డారు. ఆపాదమస్తకం ఇనుపకవచాలు తొడుక్కున్న దెయ్యాలమాదిరి కనిపించారు వారంతా.

"బందూకులెక్కడ ఉన్నాయ్ సాబ్?" అనడిగాడు పటేలు.

హవల్దారు అబద్ధమాడాడు. "బుర్దలో కూర్కాపోయినాయ్" అన్నాడు.

తర్వాత అందరూ ఊరి చెరువువైపుకు నడిచారు.

చెర్వులో స్నానం చేసిన తర్వాత అందరూ కట్టపైనున్న తుమ్మకిందకు వచ్చి కూర్చున్నారు. పటేలు నెమ్మదిగా అడిగాడు.

"మీరు బుడుగులో ఎట్లా పడ్డార్ సాబ్?"

హవల్దారు నొసలు కొట్టుకున్నాడు. "అంతా కర్మం భాయీ. కన్ను పొద్చుకున్నా హేమీ కన్పించకపోయ్నది. అక్డా బుర్దా గిర్దా ఉందని మాకీ హేం తెల్సును?" అన్నాడు.

"మరి సంగం వాళ్లు కనిపించనే లేదా సాబ్?" అనడిగాడు పటేలు.

"కన్పించినరు. సంగం వాళ్లను తర్మకుని ఎల్తాంటేనే మేం బుర్దాలో కూర్కాపోయినం. వాళ్లు దొర్కాకుండా పారిపోయినరు" అన్నాడు హవల్దారు.

పటేలు నిట్టూర్చాడు. "సరే ఇక లేవండి హవల్దారు సాబ్.. కాఫీ వేళ అవుతోంది. ఇంటికెళ్దాం" అన్నాడు.

హవల్దారుకు రాత్రి ప్రతాప్‌రెడ్డి పెట్టిన షరతు గుర్తుకొచ్చింది. ఇంకా ఆ గ్రామంలోనే ఉంటే ఆ రాత్రికి తమందరికీ చావుతప్పదని నిర్ణయించుకున్నాడు. పైకిమాత్రం "ఇక్డా ఉండదల్చుకోలేదు పటేల్‌సాబ్, ఇక్డా నుండి కేంపు ఎత్తిపారేస్తుండం" అన్నాడు.

"అవును, ఇక్డానుండి జరూర్ వెళ్లిపోవలసిందే" అన్నాడు బడేమియా.

వారి మాటలతో పటేల్ దిగులుపడ్డాడు. కాసేపు వారిని బతిమిలాడాడు. వారు ససేమిరా ఒప్పుకోలేదు. చివరికి "మీరంతా వెళ్లిపోతుంటే నేనొక్కడినే ఇక్కడ ఉంటానా?" అన్నాడు పటేలు.

అతడు అప్పటికప్పుడే ఇంటికొచ్చి సామానంతా సర్దుకుని ఇంటికి తాళం పెట్టి బయలుదేరాడు. చెరువు వరకు వచ్చి హవల్దారు వగైరాలందరితోనూ కలిసి టౌనుకు వెళ్లిపోయాడు.

❖ ❖ ❖

ఆరోజు రాత్రి రఘావు పొద్దుపోయేసరికల్లా ప్రతాప్‌రెడ్డి రెండువందలమంది దళసభ్యులతో తెలుగుగడ్డ గ్రామంలోకి ప్రవేశించాడు. గ్రామంలోనివారు, వాడలోనివారూ ప్రతాప్‌చుట్టూ గుమిగూడారు. వారుపడ్డ కష్టాలన్నింటినీ రకరకాలుగా చెప్పుకుని కళ్లనీళ్లు పెట్టారు. ప్రతాప్ అందర్నీ ఓదార్చాడు.

"మొత్తంమీద అన్నమాటను నిలబెట్టుకున్నావు నాయనా, మా కష్టాలు గట్టెక్కించావు" అన్నాడు బ్రహ్మారెడ్డి.

"మిలట్రీ వాళ్లను భలే ఉపాయంతో తరిమేశారు. వాళ్లకు బాగా బుద్ధి చెప్పారులే" అన్నాడు పుల్లారెడ్డి.

"వంట తరుణానికివచ్చి పొరగొట్టాకు లేకపోతే ఒకవిత్తయినా మాకు దక్కకపోవును" అన్నాడింకొకాయన.

"ఈ నాలుగురోజులు తిరిగి వాళ్లు రాకుండా కాపాడండి. కైళ్లు చేసుకుని యూనియన్‌కు పోయి తలలు దాచుకుంటాం" అన్నాడొకాయన.

ప్రతాప్‌రెడ్డి నవ్వాడు, "మీరు ఎక్కడికో వెళ్లి తలలు దాచుకోనవసరం ఏమీలేదు. మీరు మీమీ ఇళ్లలోనే నిర్భయంగా ఉండండి. మిలట్రీనిగాని, రజాకార్లనుగాని టౌను దాటి బయటకు రానివ్వం" అన్నాడు.

అతడి ధైర్య వచనాలతో అందరూ తమతమ భయభీతులను వదలివేశారు. అందరూ నూతనోత్సాహాలతో కనిపించారు.

తర్వాత సంగం వారందరికీ ఇంటికి పదిమంది చొప్పున భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి, ప్రమీలాదేవి మొదలగువారందరూ బ్రహ్మారెడ్డి ఇంటివద్దనే భోజనాలు చేశారు. ఇంటిముందు చాపలపై అందరూ తీర్చికూర్చున్నారు. బ్రహ్మారెడ్డి, అతడి భార్య నర్సమ్మ ఇద్దరూ ప్రమీలాదేవి సమీపంలో కూర్చున్నారు.

"పెమీలమ్మా, నిన్ను చూస్తే మా అమ్మడు తలపుకు వస్తాంది" అన్నాడు బ్రహ్మారెడ్డి,

"నిజమేనమ్మా, ముక్కు చెవులు, ముఖం అంతా మా సామ్రాజ్యమ్మ మాదిరిగానే ఉన్నావమ్మా

నీవు" అంది నర్సమ్మ.

ప్రమీలాదేవికి ఏం మాట్లాడాలో తోచక మౌనంగా ఊరుకుంది.

"మా ఇంట్లో ఉండరాదమ్మా" అన్నాడు బ్రహ్మారెడ్డి.

"మా సామ్రాజ్యమే మళ్లీ వచ్చిందని నిన్ను చూసుకుంటూ బతుకుతాం" అంది నర్సమ్మ. ప్రమీలాదేవి చిరునవ్వు నవ్వింది.

"మామ్మగారూ, మీవద్ద ఉండటానికి నాకేమీ అభ్యంతరం లేదుగానీ..." అంది.

మధ్యలో అందుకుంది నర్సమ్మ. "ఇంకేవమ్మా, ఇక్కడినుండి నీవు వెళ్లనే వద్దు. నీకెలాంటి లోపమూ రానీయం" అంది.

"ఉండమ్మా, పెమీలమ్మా. నా సామ్రాజ్యంలాగానే నిన్ను చూసుకుంటాను" అన్నాడు బ్రహ్మారెడ్డి.

"బాబాయిగారూ, మీరు చూడరనికాదు. సంగ సభ్యురాలిగా ఉన్న నేను దళాన్ని వదిలి ఇక్కడ ఒంటరిగా ఉండడం ప్రమాదం కాదూ?" అంది.

"అదీ నిజమేనమ్మా" అంది నర్సమ్మ.

"మామ్మగారూ, అప్పుడప్పుడు వచ్చి కనిపించి వెళ్తూవుంటానులెండి" అంది ప్రమీలాదేవి.

ఆ సమయంలోనే అక్కడికి సుందరం వచ్చాడు. "ప్రతాప్‌గారూ, పటేలు గారింట్లో సన్యాసి చచ్చిపోయాడు" అని చెప్పాడు. అంతా అతడివైపుకు ఆశ్చర్యంతో చూశారు.

"సన్యాసి ఎవరు సుందరం?" అనడిగాడు ప్రతాప్.

"పాపం ఎవరో సన్యాసి. నాలుగురోజుల కింద గ్రామంలోకి అడుక్కోడానికి వచ్చాడు. అతన్ని పట్టుకుని నానాహింసలు పెట్టారు. చివరికిప్పుడు చచ్చిపోయాడు"

"సన్యాసిని హింసించడం ఎందుకూ?"

"మీరు సన్యాసి వేషం వేసుకుని వచ్చారని వాళ్లు భ్రమపడ్డారు"

ప్రతాప్ నవ్వాడు. తర్వాత అతడి ముఖం గంభీరంగా మారిపోయింది. లేచినిల్చున్నాడు. "యాదవా, పటేలు ఇంటిదాకా వెళ్లి ఆ సన్యాసి ఎవరో చూసివద్దాం పద" అన్నాడు.

యాదవ మొదలైన వారందరూ బయల్దేరారు. ప్రమీలాదేవి మాత్రం అక్కడే ఉండిపోయింది. సుందరం లాంతరు పట్టుకుని ముందు నడుస్తున్నాడు. కాసేపటిలోనే అందరూ పటేల్ ఇంట్లోకి ప్రవేశించారు.

"ఈ గదిలోనేనండీ సన్యాసి ఉంది" అన్నాడు సుందరం.

అందరూ గది మొత్తలలో నిలబడ్డారు. "గదికి తాళం వేసి ఉంది గదా" అన్నాడు యాదవరెడ్డి.

"కిటికీగుండా చూద్దురుగానీ రండి" అన్నాడు సుందరం. అందరూ అతడి వెంట కిటికీ వద్దకు నడిచారు. లోపలికి తొంగిచూశాడు. అరె లోపల దీపం వెలుగుతుందే. గదికి తాళం వేసిఉంటే దీపం ఎవరు వెలిగించారు?" అన్నాడు ప్రతాప్.

"ఆ దీపం నిన్న రాత్రి అనగా ముట్టించిందిలెండి. ఇవాళ పగలల్లా వెలుగుతూనే ఉంది" అన్నాడు సుందరం.

తర్వాత ప్రతాప్ కిటికీలోంచి లోపలికి పరీక్షగా చూశాడు. గుడ్డిదీపం వెలుగులోనైనా సన్యాసి శవం స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. అతడు కాసేపు ఆలోచనలలోపడి చివరికి "తాళం పగులగొట్టండి, సన్యాసిని బయటికి తీద్దాం" అన్నాడు.

మరుక్షణమే గది తాళం పగులగొట్టాడు. తలుపులు బార్లా తెరిచి లోపలికెళ్లారు. సన్యాసిని సమీపించి ప్రతాప్ పరీక్షగా చూశాడు.

"సుందరం సన్యాసి ఒంటినిండా బొబ్బలున్నాయేమిటి?" అనడిగాడు.

"ద్రావకం తెచ్చి ఒంటిమీద పోశారు" అన్నాడు సుందరం.

"ఎందుకు?"

"ఏమిటోనండి? ద్రావకం వేస్తే అసలు శరీరం బయటపడుతుందిట గదా?"

"పిచ్చి లంజాకొడుకులు" అని తిట్టాడు ప్రతాప్.

తర్వాత సన్యాసి శవాన్ని తెచ్చి పందిరి కింద పడుకోబెట్టారు. అతడి శవం చుట్టూరా గ్రామప్రజలు, సంఘసభ్యులు గుమిగూడి చూస్తున్నారు.

"మీసాలదగ్గర పెద్దగాయం ఉందేమిటి?" అనడిగాడు ప్రతాప్‌రెడ్డి సుందరం వైపుకు చూస్తూ.

"పెట్టుకున్న మీసాలను హవల్దారు బలంగా పట్టుకుని లాగాడు. అంతవరకూ మీసాలకుచ్చు ఊడివచ్చింది" అని చెప్పాడు సుందరం. చుట్టూ ఉన్న వారందరూ సానుభూతి మాటలను వెలువరించారు.

"రామ రామ. ఎంత నరకం అనుభవించాడో?"

"పాపం ఎవరో ఈ సన్యాసి?"

"ఇక్కడికొచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నాడు"

"ఇంతకూ అతగాడి కళ్లం ఇక్కడ ఉందిలే"

"ఆ పాపమంతా ఆ గాడిద కొడుకులకు తగలదూ?"

"తగలకుండా ఊరికేపోద్దీ?"

"ఇంకెంత తగలాలి? లంజాకొడుకులు చావుతప్పి కళ్లు లొట్టలేసుకుని పరారీ అయ్యారు. చాలదూ?"

"నిజమే, సన్యాసి పాపం వెంటనే చూపించింది. ఒక రాత్రల్లా బురదలోపడి ఈదారు"

"సన్యాసిది పాపమూను, మనది పుణ్యమంటారా? మనల్ని మాత్రం చావుదెబ్బలు కొట్టలేదా? మన ఉసురు కూడా తగిలిందిలే లంజాకొడుకుల్కి"

"నిజమే అందరి ఉసురూ తగిలి పీడా వదిలిపోయారు"

ఈ విధమైన సంభాషణ సాగుతోంది. ప్రతాప్‌రెడ్డి సన్యాసిని సమాధి చేయించడానికి అన్ని ఏర్పాట్లూ గావించాడు.

అప్పటికి తెల్లవారింది.



ప్రతాప్ సంగంవారితోను, గ్రామంవారితోను కలిసి వీధి వెంటనడిచి బ్రహ్మారెడ్డి ఇంటికొస్తున్నాడు. ఎటుచూసినా ఊరు పాడుబడినట్టు ఉంది. ఇరుపక్కలా ఇళ్లవైపుకు చూస్తూ నడుస్తున్నాడు. హఠాత్తుగా నిలబడిపోయాడు. అతడికెదురుగా కడ్డీలు కాలి, పైకప్పు కూలి, నల్లగా పొగచూరిన గోడలతో పాడుబడిన డాబా కనిపించింది. తదేకదీక్షతో డాబావైపుకే చేస్తున్నాడు. పాచి కసువు పనిచేస్తున్న ఏసురత్నం పరిగెత్తుకొచ్చి "చిన్నయ్యగారూ" అంటూ బావురుమని ఏడ్చాడు.

ప్రతాప్ అతణ్ణి ఓదార్చాడు. కానీ లోలోపల అతడి గుండెలు కరిగి నీరయిపోతున్నాయి. మామ కోదండరాంరెడ్డి సౌజన్యం, అత్త రంగనాయకమ్మ ఆప్యాయత, భార్య అఖిలాండం ప్రేమ ఇవన్నీ ఒక్కొక్కటీ గుర్తుకొచ్చాయి. తానారోజున బయల్దేరుతుంటే 'నాకు భయమవుతోందండీ.. మిమ్మల్ని వదిలి ఉండలేనండీ' అంటూ వెక్కి వెక్కి ఏడ్చిన అఖిలాండం మనసులో మెదిలింది. అతడి హృదయమంతా ఆవేదనతో నిండిపోయింది. కన్నీటిని అదుముకున్నాడు. అక్కడ ఇంకోక్షణం నిలబడలేకపోయాడు. తలవంచుకుని ముందుకుసాగాడు. అతడితోపాటు అందరూ ముందుకు కదిలారు.

అందరూ కలిసి ఇంకొంచెం ముందుకు వచ్చేసరికి కాలిపోయిన నల్లటి మట్టి గోడలతో యాదవరెడ్డి ఇల్లు కనిపించింది. అతడి ఇంటిముందు మళ్లీ అందరూ నిలబడిపోయారు.

"ఈ గ్రామంలోకెల్లా పెద్దిరెడ్డిదే మరీ అన్యాయం" అన్నాడొకాయన.

"కాదు మరీ?! నిండు ప్రాణాల్ని మంటల్లోవేసి మాడ్చి పారేశారు" అన్నాడు ఇంకొకాయన.

"పాపం ఆయన భార్య మహాలక్ష్మమ్మకూడా పత్తా లేకుండానే పోయింది" అన్నాడు మరొకాయన.

"అక్కడికీ కసితీరక ఇల్లు కూడా తగులబెట్టించాడు పాపాల పటేలు" అన్నాడు మరింకొకాయన.

ఈ విధమైన మాటలన్నీ వినేసరికి యాదవరెడ్డి ముఖం ఎర్రగా జేవురించింది. చుట్టూరా వున్న వారినందరినీ నెట్టుకుంటూ ఎదురుగానే ఉన్న పటేలు ఇంటివైపుకు ఆవేశంతో వెళ్లాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్



బోయ్‌ఫ్రెండ్

కె. శివలీల

“మా ఇద్దరి హాబీస్ ఒకటే... ఫ్రెండ్షిప్ చేయడానికి ఇంతకన్నా ఏం కావాలి?”

“అభిరుచులు ఒకటే అయినంత మాత్రాన అభిప్రాయాలు కలుస్తాయా?”

శ్రేయోభిలాషుల మాటలు రుచించలేదామెకు. ఆన్‌లైన్ పరిచయం స్నేహంగా మారింది. అతని మాటలు హద్దులు దాటుతున్నాయి. “ప్రేమిస్తేనేగా ఇలా మాట్లాడతారు” అనే అపోహలో అతన్ని ఆపే ప్రయత్నమే చేయలేదామె. “వావ్... మేడ్ ఫర్ ఈచ్ అదర్” ఎక్కడికెళ్లినా మాకెదురయ్యే కామెంట్ ఇదే. ఐ యామ్ ఇన్ లవ్... మరి అతను... అంతకు మించి ఆమె ఆలోచించలేకపోతోంది. ఆమె మనసు అతని మనస్థత్వాన్ని అంచనావేయలేకపోతోంది. ఆమే కాదు చాలామంది అమ్మాయిలు నేడు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు.

నిన్న ఫ్రెండ్... నేడు బోయ్ ఫ్రెండ్... రేపు లవర్...ఆ తర్వాత వుడ్‌బి... మీ బోయ్ ఫ్రెండ్ గురించి మీరూ ఇలానే జస్టిఫై చేశారా? జాగ్రత్త... అతను మూడో స్టేజ్ వరకూ వచ్చికూడా ‘నువ్వూ నేనూ కేవలం స్నేహితులమే’ అనే అవకాశముంది. ‘మరి ఫ్రెండ్స్ మధ్య డేటింగ్ ఏంటి?’ అని మీరు నిలదీసినప్పుడు ‘ఈ రోజుల్లో... అది కామన్! అయినా ఛాయిస్ నీకే వదిలేశాగా... నువ్వు ఓకే అంటేనే ప్రొసీడయ్యాం’ అంటూ మిమ్మల్నే పూర్తి బాధ్యుల్ని చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. చదువుతుంటేనే చేదుగా ఉంది కదూ. కొన్ని నిజాలు అలానే ఉంటాయి మరి. కొందరు అమ్మాయిలకు ఎదురైన సంఘటనలు... కొంతమంది అబ్బాయిల మాటలు ఈ విషయాన్నే బలపరుస్తాయి.

“ఏదైనా అడిగేముందు ప్రతిసారీ ఎందుకు సందేహిస్తావ్... ఫ్రెండ్షిప్‌లో ఏదైనా అడగొచ్చు... అంటాడు నా ఫ్రెండ్. ఛాటింగ్ మా పరిచయానికి వేదిక. ‘స్నేహితులకీ లిమిట్స్ ఉంటాయి. హద్దులు దాటిన స్నేహానికి విలువలేదు’ అన్నది నా అభిప్రాయం. అదే నేనతనితో అన్నాను. ‘నీ మొహం! అదంతా ట్రాష్... నీ కొకటి చెబుతాను చూడు. నా ఫ్రెండ్ ఒకతనున్నాడు. అతను కాల్ సెంటర్‌లో పనిచేస్తాడు. ఒకమ్మాయితో ఫ్రెండ్షిప్ చేశాడు. వారిద్దరూ ఎంత క్లోజ్‌గా ఉంటారంటే... నాట్ ఈవెన్ మెంటల్లీ... సెక్సువల్లీ... కానీ ఇప్పటికీ వారిద్దరూ ఫ్రెండ్సే” అని తన వాదనను సమర్థించుకోడానికి ప్రయత్నించాడు. ‘ఛ... అది స్నేహమెలా అవుతుంది...’ అన్నాన్నేను. ‘చెప్పానుగా ఫ్రెండ్షిప్‌లో ఏదైనా అడగొచ్చని. సెక్సువల్ డిజైర్ అనేది కామన్ థింగ్... గోవా బీచ్ చూశావా... అదీ లైఫంటే...’ అంటూ ఇంకా ఏదో చెప్పబోయాడు. ‘చాల్లే! ఇక ఆపు. నీ అభిప్రాయాలు నీ దగ్గరే ఉంచుకో. నాకసలే సెమిస్టర్ ఎగ్జామ్స్’ అంటూ కట్ చేసినా, ఆ మాటలను జీర్ణించుకోడానికి చాలా కాలమే పట్టింది” అని చెబుతోందో అమ్మాయి.

“గాళ్‌ఫ్రెండ్‌నా... మ్యారేజా... హౌ స్టుపిడ్ క్వశ్చన్... ఎవరైనా గాళ్‌ఫ్రెండ్స్‌ను పెళ్లిచేసుకుంటారా? నా దృష్టిలో గాళ్‌ఫ్రెండ్స్ అంటే కేవలం స్టేటస్ సింబల్. ఎక్కువ గాళ్‌ఫ్రెండ్స్ ఉన్నవారే గ్రేట్. గాళ్‌ఫ్రెండ్స్ ఉన్నదే ఎంజాయ్‌చేయడానికి... పెళ్లిచేసుకోవడానికి కాదు” అని రెక్‌లెస్‌గా చెబుతాడు సంజయ్. అతను అమీర్‌పేటలోని ఓ మల్టీనేషనల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తనవన్నీ చాలా మోడ్రన్ ఆలోచనలనీ, తాను లేటెస్ట్ ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నాననీ గర్వంగా చెప్పుకుంటున్న యితగాడికి తనకు కాబోయే భార్య మాత్రం చాలా సంప్రదాయబద్ధంగా ఉండాలిట!. ‘ఇప్పుడే పెళ్లా... కొన్ని రోజులు ఎంజాయ్ చేయాలి. కొంత ఏజ్ వరకూ గాళ్‌ఫ్రెండ్స్‌ను మెయిన్‌టెయిన్ చేయాలి’ అని నిర్మొహమాటంగా చెబుతున్న అతను తన ఆలోచనారీతిని పునరాలోచించడానికి ఇష్టపడడు. “ఒక విషయాన్ని తప్పొ ఒప్పొ అని ఆలోచించడం టైం వేస్ట్. అలా ఆలోచిస్తూ గంటలు గంటలు వేస్ట్ చేయడం ఫూలిష్‌థింగ్...” అంటాడు సంజయ్.

“అబ్బాయిల మనస్తత్వం ఓ సాల్వ్ చేయలేని పజిల్. ఎంత దగ్గరగా మాట్లాడినా... వారి మనసులో ఏముందో తెలుసుకోలేకపోతాం” అని చాలామంది అమ్మాయిలు వ్యాఖ్యానించారు.

“మొదట్లో మనం మాట్లాడే మాటలన్నీ చక్కగానే వింటారు. ఆ తర్వాత మనమే వాళ్ల మాటలు వినాల్సొస్తుంది. దీనికంతటికీ కారణం అమ్మాయిలు వారి మాటలకు అడిక్ట్ అవ్వడమే. ఫలితంగానే వారు అమ్మాయిలను డామినేట్ చేయగలుగుతారు. దీనంతటినీ నివారించాలంటే అబ్బాయిల మాటల్ని మొదట్లోనే ఒకటికి రెండుసార్లు విశ్లేషించుకోవాలి. అప్పుడు వారు ఏ రూట్‌లో వస్తున్నారో తెలిసిపోతుంది. దాన్నిబట్టి ప్రొసీడవ్వాలా వద్దా అని నిర్ణయించుకోవచ్చు” అని అబ్బాయిల మనస్తత్వాన్ని విశ్లేషిస్తోంది ఓ సైకాలజీ విద్యార్థిని.

“చిన్నప్పట్నించీ ఇలాంటి కల్చర్‌లో పెరిగిన వారికి ఇది కామన్ కావచ్చు. కానీ పై చదువులకోసం ఇక్కడికొచ్చేవారికి ఇది పూర్తిగా కొత్త ప్రపంచం. స్నేహితుల ప్రభావంవల్ల చాలామంది తమ లక్ష్యాలను మరిచిపోతున్నారు. ఎందుకంటే స్నేహంపేరుతో అడ్వాన్సయ్యేవారే ఎక్కువ. అందుకే ఇలాంటి స్నేహాలకి తావివ్వకూడదని మేం నిర్ణయించుకున్నాం” అంటున్నారు నీలిమ, స్నేహ.

సమస్య వచ్చిన తర్వాత బాధపడడం కన్నా... దానిని నిరోధించడమే బెటర్... కదూ!

ఈ రోజొచ్చేవాళ్లు రేపు ఉండడం లేదు

వళిగళం గోపి

'మా రోజులు బంగారం. ఆ కాలంలో ఒక్కో నటి దశాబ్దాల పాటు నటించి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వాళ్లం. ప్రస్తుతం ఈ రోజున్న హీరోయిన్లు రేపు ఉండడం లేదు. వారు ధరిస్తున్న దుస్తులు, మాట్లాడుతున్న వ్యావహారిక భాష, వచ్చీరాని తెలుగుతో ఇబ్బంది పడుతున్న వైనం ఎంతగానో బాధ కలిగిస్తోంది. డైరెక్టర్లు, నిర్మాతలు సైతం లాభాల వైపే చూస్తున్నారు తప్ప ప్రజలకు సందేశాత్మక సినిమాలను అందించలేకపోతున్నారు. కథకంటే హడావిడే ఎక్కువగా కనిపిస్తోంది. మా రోజుల్లో సైడ్ యాక్టర్‌కు ఇచ్చే పాత్రల్లోనూ అర్థవంతమైన కథ ఉండేది. నేడు సైడ్ యాక్టర్లను తాగుబోతులుగా, తిరుగుబోతులుగా, ఎందుకూ పనికిరానివారిగా చిత్రీకరించడం బాధాకరమైన విషయం' అంటూ తన మనసులోని మాటలు నిక్కచ్చిగా చెప్పారు అలనాటి ప్రఖ్యాత నటి **కృష్ణకుమారి.** తెలుగు సాహితీ సంస్కృతి మహోత్సవాల సందర్భంగా తిరుపతిలో వికాస వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ పురస్కారం అందుకున్నారావిడ. ఈ సందర్భంగా టేకుమళ్ల కృష్ణకుమారితో కాసేపు ముచ్చటించగా నాటి-నేటి సినిమా పరిస్థితులపై మాట్లాడారు.

మీ సినీ ప్రస్థానం ఎలా మొదలయింది?

ఆ రోజుల్లో సినిమాల్లో నటించడమంటే మహా తప్పుగా భావించేవారు. కొందరికి మాత్రమే నటించేందుకు అవకాశం ఉండేది. 'నవ్వితే నవరత్నాలు' అనే సినిమాలో అప్పటి నిర్మాత ప్రసాద్ నా నవ్వును చూసి సినిమాల్లో నటించాలని కోరారు. మా నాన్న సానుకూలంగా స్పందించడంతో 1951లో తెలుగు సినిమాలో రంగప్రవేశం చేశాను.

మీరు నటించిన వాటిలో మీకిష్టమైన సినిమా ఏది?

నేను నటించిన సినిమాలన్నీ సంతృప్తినిచ్చాయి. అయితే అన్నింటిలోనూ 'పునర్జన్మ' నాకు జన్మనిచ్చింది. సినీ జీవితంలో ఎదురు లేకుండా ఓ వెలుగు వెలగడానికి అవకాశం లభించింది. ఆ సినిమా హిట్ కావడంతో 25 ఏళ్లపాటు నేను వెనక్కి తిరిగి చూడలేదు.

మీకు బాగా ఇష్టమైన సినిమాలేవి?

ఇలవేల్పు, పిచ్చిపుల్లయ్య, బంగారుపాప, పునర్జన్మ, భార్యాభర్తలు, కులగోత్రాలు, వాగ్దానం, వరకట్నం, నిండు సంసారం, డాక్టర్ చక్రవర్తి, స్త్రీ జన్మ, ఉమ్మడి కుటుంబం, మర్మయోగి, కానిస్టేబుల్ కూతురు తదితర సినిమాలకు అవార్డు లభించింది.

ఏయే భాషల్లో, ఎన్ని సినిమాల్లో నటించారు?

ఎక్కువగా తెలుగు భాషలోనే నటించాను. కథానాయికగా తెలుగులో 110 చిత్రాలు, కన్నడం15, తమిళం 15, సైడ్ క్యారెక్టర్‌గా 50 చిత్రాల్లో నటించాను. ఎన్టీఆర్‌తో 25, కాంతారావుతో 18, నాగేశ్వరరావుతో 18 సినిమాల్లో ఇలా అగ్రనాయకుల సరసన నటించడం అదృష్టంగా భావిస్తున్నాను.

మీ కుటుంబ విశేషాలు?

1933, మార్చి 6న తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించాను. తండ్రి టేకుమళ్ళ వెంకోజీరావు.. కెమికల్ ఇంజనీరుగా పనిచేసేవారు. తల్లి లక్ష్మీదేవి. వారికి నేను ఒక్కగానొక్క కూతుర్ని. మా నాన్నకు ఎక్కువగా ఉద్యోగరీత్యా బదిలీలు ఉండడంతో మేం చాలాకాలం అస్సాంలో ఉన్నాం. అక్కడే మెట్రిక్యులేషన్ పూర్తి చేశాను. 1951లో అనుకోకుండా సినీ ప్రవేశం జరిగింది. 1969లో కలకత్తాలోని ప్రముఖ వ్యాపారవేత్త అజయ్‌మోహన్‌తో వివాహం జరిగింది. ప్రస్తుతం రిటైర్ అయి బెంగుళూరులోని జిబికె ఫాం హౌస్‌లో ప్రశాంత జీవితం గడుపుతున్నాం. మాకు ఒక కూతురు. పేరు దీపిక.

నేటి సినిమా పరిశ్రమపై మీ కామెంట్?

ఆ రోజులే బంగారం. ప్రతి సినిమా సందేశాత్మకంగా ఉండేది. ఆర్టిస్టుకు ఇచ్చిన పాత్ర అద్భుతంగా ఉండేది. నటన కచ్చితంగా, తెలుగుదనం ఉట్టిపడేలా ఉండేది. ప్రస్తుతం వచ్చిన సినిమాల్లో కథ కంటే హడావిడి ఎక్కువగా కనిపిస్తోంది.

ఇవాల్టి కథానాయికలకు మీరిచ్చే సందేశం ఏమిటి?

ఏముంది... ఈరోజు వచ్చే నటి రేపు రావడం లేదు. స్థిరమైనవారు ఉంటే కదా సందేశం ఇవ్వడానికి.

నేటి పాటల్లో సాహిత్యంపై మీ అభిప్రాయం?

తెలుగు సాహిత్యం పూర్తిగా పతనమైపోయింది. నాకు తెలిసినంతవరకు అన్నమయ్య, రామదాసు లాంటి చిత్రాల్లో పాటలు, నటన, రచన బాగుంది. ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో సౌండ్ ఎక్కువ, లిరిక్స్ తక్కువ. శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉంటోంది. మనశ్శాంతి కోసం సినిమాకు వెళితే జండూబామో, అమృతాంజనమో వెంట తీసికెళ్లాల్సిన పరిస్థితి.

రచయితలు, దర్శకులకు మీరిచ్చే సలహా ఏమిటి?

జీవితంలో మార్పు తీసుకొచ్చే విధంగా సందేశం ఇచ్చే సినిమాలు ఉండాలి. వీలైనంత వరకు 'బూతు' మాటలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి. కుటుంబమంతా కలిసి వెళ్లేలా సినిమాకు వెళ్లే పరిస్థితి ఉండాలి.

ఎనిమిది తేడాలు ఏవో





పిడుగులూ! ముందుగా మీ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు. అందుకున్నారా. అందుకే ఈ సందర్భంగా ఇవాళ్టి మన పేజీ నిండా క్రిస్టమస్‌కు సంబంధించినవే ఇచ్చాం. సంతోషమేగా. సరే అసలు విషయానికి వచ్చేస్తున్నాం. ఇక్కడ రెండు క్రిస్టమస్ చెట్లు వున్నాయి కదా. అవి చూడ్డానికి ఒకేలా వున్నా 8 తేడాలున్నాయి. కనిపెట్టండి చూద్దాం.

చుక్కలు కలిపేద్దాం



లేస్ చైన్

క్రిస్మస్ క్రాఫ్ట్

క్రాంతి

హాయ్ ఫ్రెండ్స్! పోయిన వారం నేను షాపింగ్‌కెళ్లాను. అక్కడ రంగు రంగుల లేసులతో తయారుచేసిన గొలుసులు, బ్రాస్‌లెట్‌లు చూశాను. ధర కాస్త ఎక్కువే అయినా చూడ్డానికి చాలా బావున్నాయి. అందుకే వెంటనే కొనేద్దామనుకున్నాను. పరీక్షగా చూస్తేగానీ అర్థంకాలేదు. అంత ధర పెట్టి వాటిని కొనాల్సిన పనిలేదని, తక్కువ ఖర్చుతో మనమే తయారుచేసుకోవచ్చని. ఏంటీ... ఆశ్చర్యంగా చూస్తున్నారు? 'గొలుసులు, బ్రాస్‌లెట్‌లు ఇంట్లోనే ఎలా చేసుకోవచ్చు?!' అనేనా? అదెలాగో చెప్తను. చదివి మీరే తెలుసుకోండి. సరేనా.

లేస్ చైన్ తయారీకి ఏమేం కావాలంటే... రంగు రంగుల లేసులు మూడు (వంకర టింకరగా వుండే సన్నని లేసులు తక్కువ ధరకే మార్కెట్లో దొరకుతాయి), గమ్, సూది, దారం, హుక్స్.

ఎలా చేయాలంటే... ముందు మీకు గొలుసు ఎంత పొడవు కావాలో చూసుకోండి. ఆ ప్రకారం మూడు లేసులు ఒకే పొడవు వుండేలా కత్తిరించుకోండి (లేసులే వాడాల్సిన అవసరం లేదు. ఊలు దారాలను కూడా వాడుకోవచ్చు). ఇప్పుడు ఈ మూడింటిని కలిపి, ఒకవైపు సూది, దారంతో కుట్టండి.

మీకు జడ అల్లడం వచ్చుగా. ఈ మూడు లేసులను కూడా అలాగే అల్లండి. మరీ బిర్రుగా కాకుండా కొంచెం లూజుగా అల్లాలి. చివర్లో కొద్దిగా ఖాళీ వదిలిపెట్టండి. ఇప్పుడు లేస్ చైన్ రెడీ. కాకపోతే... దానికి రెండువైపులా చిన్న హుక్‌లాంటివి అమర్చాలి. ఇవి రకరకాలుగా ఉంటాయి. వాటిని ఫ్యాన్సీ షాపుల్లో అమ్ముతారు. లేకపోతే... పాత పూసల దండలకున్న హుక్స్‌నైనా వాడుకోవచ్చు. వాటిని ఇందాకటి లేసుల చైన్‌కి రెండువైపులా అమర్చితే సరి. ఇలాగే బ్రాస్‌లెట్ కూడా చెయ్యొచ్చు.

లేసుల చైన్ తయారుచేయడం చాలా తేలిగ్గా వుంది కదూ. ఇంకెందుకు ఆలస్యం? వెంటనే మీకు నచ్చిన లేదా మీ డ్రస్‌ల మీదకు సరిపోయే రంగుల లేసులు తీసుకోండి. చక్కటి చైన్‌లు తయారుచేసుకోండి. సరేనా. ✸



చెట్టులో చిక్కిన పదాలను కనుక్కోండి

క్రిస్‌మస్ ట్రీ భలేగా వుందికదూ. కాకపోతే ఆ చెట్టులో కొన్ని పదాలు చిక్కుకున్నాయర్రా. అవన్నీ క్రిస్టమస్ పండుగకు సంబంధించినవే. మీరేం చేయాలంటే... మీ చిట్టి చేతులతో వాటిని చకచకా గుర్తించి సున్నా చుట్టాలి.

అయినా మీలాంటి పిడుగులకు ఈ పని పెద్ద కష్టమేం కాదనుకుంట!

CHRISTMAS
HANUKKAH
KWANZAA
REINDEER
PRESENTS
STOCKINGS
SUGARPLUMS
SANTA
SLEIGH
RUDOLPH
FROSTY
TREE



చిన్నారి చిత్రకారులు

సిహెచ్ సాయి మాధురి,
6వ తరగతి, గౌతమ్ మోడల్ స్కూల్,
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్, హైదరాబాద్.



A B C D

నా నీడ ఏదో చెప్పుకోండి!

బహుమతుల బండి చేరేదెలా!

క్రిస్‌మస్ తాత బహుమతులతో నిండిన గుర్రపు బండి దగ్గరకు వెళ్లాలి. కాకపోతే బోలెడన్ని గజిబిజి దారుల మధ్య చిక్కుకున్నాడు. మరి మీరు దారి చూపించొచ్చుకదా. మరైతే పెన్నో, పెన్సిలో తీసుకుని సిద్ధంకండీ.

అట్టమీది కథ

కాకర్లమూడి విజయ్



కాఫీ నుంచి క్యాటరింగ్ దాకా

"రుచికరమైన భోజనం తినాలనుకుంటే మీరు మీ ఇంట్లో వంట చేసుకోకండి" అనేది ఒక వ్యాపార ప్రకటనలో ఉంది. కానీ ఉద్యోగస్తులతో నిండి, పొంగి పొర్లుతున్న హైదరాబాదులో మాత్రం అది అక్షరాలా జరుగుతున్న విషయం. బిర్యానీకి, ఇరానీ చాయ్‌లకీ పేరొందిన నగరం ఇప్పుడు కొత్త కొత్త రుచులకు ఎర్రతివాచీ పరిచింది. ఆంధ్రా భోజన మెస్‌లు, కెఫె కాఫీడేలు, పిజ్జా కార్నర్‌లు, కేంటకీ ఫ్రైడ్ చికెన్‌లు, మెక్ డొనాల్డ్స్, ఓక్రీ, దాదూస్... నగరమంతా పరుచుకున్నాయి. ఒకానొకప్పుడు బయట భోజనం చేద్దామనుకున్న ప్రజలకు తాజ్‌మహల్‌లు, కామత్‌లు వంటి కర్నాటక హోటళ్లే అందుబాటులో ఉండేవి. ఈనాడు ఎవరికి ఎలాంటి రుచి, ఏ రకం వంటకం కావాలంటే అది రెడీ.

తాపీగా కూర్చుని తీరుబడిగా టిఫిన్లు తినే ఓపిక తగ్గిందా లేక సమయం తగ్గిందా అనేటట్లు 'దర్శిని' ఫలహారశాలలు ఫాస్ట్‌టిఫిన్ సెంటర్లుగా వెలిశాయి. అయిదునిమిషాల్లో కళ్లముందే తయారయ్యే వేడి వేడి ఫలహారం.. నిలబడే కానిచ్చే అవకాశంతో అందరికీ అలా వెళ్లడం అదో అలవాటుగా మారింది. ఇది బాగానే ఉన్నట్టుందికూడా. ఈ దర్శినిల దగ్గర నిత్యం ఉండే రద్దీయే ఇందుకు నిదర్శనం.

"ఇంటి దగ్గర టిఫిన్లు చేసుకునే పనే అవసరం లేదు. ఆఫీసు దగ్గరే దర్శినిలో తినేస్తే సరి. పెద్ద ఖర్చుకూడా అనిపించదు" అని అందరి తరపునా చెప్పేశాడు బూదయ్య.

అన్ని హోటళ్లలాగే ఇవీ తెల్లవారుజామునే దుకాణం తెరిచినా మిగతావాటికంటే చవకగానూ, త్వరగానూ తెమిలిపోవడం వల్ల ఇటువంటి చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. వీటిలో చాలావరకూ చిన్నతోపుడు బళ్లపై ఉదయం కొన్ని గంటలు, సాయంత్రం కొన్ని గంటలు వ్యాపారం చేస్తున్నాయి.

"ఆదాయం కూడా బాగానే ఉంది. మన పనులు చేసుకోవడానికి బోలెడు సమయం కూడా ఉంది" అన్నాడు గాంధీనగర్‌లో ఇడ్లీబండి పెట్టుకునే రామకృష్ణ.

"ఎక్కువగా బ్యాచిలర్లు వస్తారు. ఫామిలీలు పార్సిళ్లు తీసుకెళతారు" అని చెప్పాడు అతను.

అయితే ఫలహారాల హడావిడి కేవలం ఉదయం మాత్రమే జరిగే తంతుకాదు. సాయంత్రాలు మరోరకం ఉపాహారాలకు కేటాయించడమైంది. ఉత్తర భారతం నుండి వలస వచ్చినా అచ్చం స్థానిక వంటకంలా పేరొందిన 'ఛాట్' పొరుగు దేశంనుండి వచ్చినట్టు చెప్పుకుంటూ 'మన' తరహాలోనే వంటను అందిస్తున్న 'చైనీస్' ఎర్రబళ్లూ ఇవన్నీ ఒక ఎత్తైతే, కొన్ని ప్రత్యేక ఆహారపదార్థాలు మాత్రమే అందించే వ్యాపారాలు ఒకెత్తు. వాటిల్లో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి కర్రీ పాయింట్లు. సంజీవరెడ్డినగర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ వంటి జనసమ్మర్దమైన ప్రాంతాలలో ఈ రెడీమేడ్ కూరలమ్మే దుకాణాలు విరివిగా అవతరించాయి. వీటితోపాటు జొన్నరొట్టెలే అమ్మేవాళ్లు, చపాతీలు మాత్రమే ఇచ్చేవాళ్లూ పుట్టుకొచ్చారు.

నరుకులకోసం మెగామాల్స్‌నుండి కిరాణాకొట్టువరకు కూరగాయలకోసం రైతుబజార్లనుండి తోపుడుబళ్ల వరకూ అన్నీ బిజీగా వ్యాపారాలు చేస్తున్నప్పటికీ మరి ఈ 'బయటతినడం', 'బయటి'తిండి తినడం కూడా ఎలా సాధ్యం?

"మధ్యతరగతి ప్రజలు పైస్థాయి హోటళ్లకు వెళ్లరు. పైస్థాయి ప్రజలు ఈ కర్రీపాయింట్లకూ, దర్శినిలకూ రారు. పైగా రోజూ హోటల్ భోజనం చేసే అవసరం చాలా కుటుంబాలకు లేదు" అన్నారు శ్రీమతి రాధిక.

"నెలకొకసారి బయట భోం చేస్తాం. కానీ రోజూ ఇంట్లో వంట తప్పదుకదా" అన్నారావిడ.

సంసారము, అందుకు తగ్గ సౌకర్యాలు ఉన్నాయి. కాబట్టి ఇంట్లో వంటకు వీలుంది. మరి నగరంలో కుప్పలు తెప్పలుగా పెరిగిపోతున్న చదువు, ఉద్యోగంకోసం వచ్చే బాచిలర్ల సంగతేంటి?

"మేమందరమూ ముందు ఒక వంటమనిషిని ఏర్పాటు చేసుకున్నాం. కానీ దానికంటే మెస్సుల్లోనో లేకపోతే అన్నం మాత్రం వండుకుని కూరలు తెచ్చుకునో తినడమే సుఖంగా ఉంది" అని నవ్వాడు. కడపనుండి సాఫ్టవేర్ నేర్చుకోవడంకోసం వచ్చిన స్వామి.

"ఒక దగ్గర బావుండకపోతే మరోదగ్గర తినే వెసులుబాటు ఉంది కదా. పైగా గ్యాసు, గిన్నెలు

కడుక్కోవడం, వంట చేసే శ్రమ... ఇవన్నీ ఉండవు" బయట తినడంవల్ల కలిగే లాభాలను చెప్పాడు శ్రీధర్.

ఈ లాభాలు బాగానే ఉన్నాయి. మరి ఖర్చో? అదేమాట అడిగితే "నిజానికి మనం ఇంట్లో వండుకునే దానికన్నా తక్కువలోనే నా భోజనం పూర్తవుతోంది. ఎలాగూ ఖరీదైన హోటళ్లకి వెళ్లంకదా" అని చెప్పాడు శ్రీధర్.

నిజంగానే ఈ ఆహార వ్యాపారాలు చవకగానే ఇనస్తున్నాయా? "అయిదు రూపాయలకు నాకు సరిపోయే పప్పు. మరో పదిరూపాయలకు నాన్‌వెజ్. ఇంతకంటే ఏంకావాలండీ?" అని ప్రశ్నించాడు స్వామి.

"మేమైతే అసలు ఇంట్లో వంట వండుకోవడం లేదు" అని ఆశ్చర్యకరమైన విషయాన్ని వెల్లడించాడు సుజ్ఞాని. ఆయన పనిచేసే సాఫ్ట్‌వేర్ కంపెనీలోనే అతని భార్య పనిచేస్తుంది. "ఇద్దరం ఉదయాన్నే ఆఫీసుకు వెళ్లిపోతాం. అక్కడే బ్రేక్‌ఫాస్ట్, లంచ్. ఆఫీసు అయిపోయాక కూడా అక్కడే కాసేపు వుండి డిన్నర్‌కూడా కానిచ్చి ఇంటికొస్తాం. ఓపికుంటే శని, ఆదివారాల్లో వంట. లేకపోతే ఫ్రెండ్స్‌తో ఎటైనా వెళ్లి భోజనం కానిస్తాం" అంటూ తన దినచర్యను వివరించాడు సుజ్ఞాని.

ఐటి కంపెనీల్లో పనిచేసే చాలామంది ఇంటినుండి భోజనం 'కారియర్' తీసుకెళ్లరన్నది వాస్తవం. అసలక్కడ 'కారియర్లు' తీసుకెళ్తే నామోషీకూడా. "భోజనం నాకు నచ్చకపోయినా తప్పదు. అక్కడ తింటేనే సహోద్యోగుల్లో తక్కువ కాము" అని చెప్పాడు మరో ఐటికంపెనీలో పనిచేసే రమణ. "అయినా ప్రతిశనివారమూ తాజ్‌లో టిఫిన్లు నాకు తప్పనిసరి" అని జోడించాడు.

"రోజంతా ఆఫీసులో కష్టపడి, బస్సుల్లో కుస్తీలు పట్టి ఎప్పుడో అలసిపోయి ఇంటికెళ్లి, మళ్లీ వంటావార్పూ అంటే విసుగొస్తుంది.



వెళ్తూవెళ్తూ ఓ పదిరూపాయలు పెట్టి వండిన కూరలు కొనుక్కెళితే బోలెడు సమయం, శ్రమ ఆదా" అన్నారు వనస్థలీపురంలో నివాసముండే లక్ష్మి.

ఫలహార జాయింట్లు, కర్రీపాయింట్లు, ఫాస్ట్‌ఫుడ్‌సెంటర్లు, వంటి పెరగడానికి కారణాలు రెండు కనిపిస్తున్నాయి. అవకాశం, అందుబాటు ఈ రెండిట్లో అవసరం అన్న అంశం లేకపోవడం గమనించదగింది.

"ఇవన్నీ లేకపోయినప్పుడు శుభ్రంగా వండుకుని ఇంటిపట్టున ఉండలేదూ? మా మనవడు నెలనెలా జీతం వచ్చిన రోజున వీటికి తిప్పుతున్నాడు. ఫర్వాలేదు. ఇవీ బాగానే ఉన్నాయి" అన్నాడు మారిన సంప్రదాయానికి అమరిపోయిన 62 సంవత్సరాల రామనాథంగారు.

వంట రానివాళ్లకే ఇవి అవసరం గానీ మిగతావారికి మాత్రం ఇవన్నీ ఆటవిడుపులూ, వంటపని తప్పించుకునే అవకాశాలూ. అందు బాటులో ఉన్నాయి కాబట్టి వాడుకుంటున్నామనే వ్యాఖ్యలు. వీటితోబాటు అలవాటు కూడా ఒక కోణం అని నస్రీన్ మాటలు చెబుతున్నాయి. "మా కాలేజీ ఫ్రెండ్స్‌తో రోజూ

మారుతున్న తీరు

ఒకప్పుడు ఇరానీ కెఫెల్లో చాయ్‌ను వన్ బై టు చేసుకొని, ఉస్మానియా బిస్కట్లు తినడం, గంటలు గంటలు కబుర్లాడ్డం.

ఇప్పుడు కెఫె కాఫీ డే, క్వికీస్, బారిస్టాలలో ఐస్‌కోల్డ్ కాఫీలూ, చక్కెర లేని బ్లాక్ కాఫీలు, కేక్‌లతో కాలక్షేపం ఒకప్పుడు బేకరీల్లో బిస్కట్లు, కేక్‌లు, కర్రీపఫ్‌లు కొనుక్కుని వెళ్లేవారు. ఇప్పుడు అవే బేకరీల్లో తాపీగా కూర్చుని కబుర్లాడుతూ, కూల్‌డ్రింకుల మధ్య పిజ్జాలూ, పిచ్చాపాటీలు, బర్గర్ల మధ్య బాతాఖానీలు. ఒకప్పుడు రోడ్డు పక్కన బండిమీద పదార్థాలు తినడం నామోషీ ఇప్పుడు అదే పాపులర్. ఒకనాడు లారీలవాళ్లకే అనుకునే ధాబాలు (పంజాబీలు నడప పోయినా) ఇప్పుడు కుటుంబాలను ఆకర్షిస్తున్నాయి.



మారిన తీరు

❖ కళ్లెదురుగా వేడి వేడి కాఫీ, టీలు, టిఫిన్లు, ఫ్రూట్ జూస్‌లు నిమిషాల మీద చేసి ఇస్తుంటే

❖ అదీ చవకగా, రుచికరంగా పెద్ద హోటళ్లకెళ్లి కూచుని వాటిని సేవించేవాళ్లు తక్కువయ్యారన్నది ఒప్పుకోవడానికి ఇష్టపడని నిజం.

❖ చాలా హోటళ్లలో పాచిపోయిన పదార్థాలు, అడపా దడపా ఎలుకలూ, గొడ్డుమాంసమూ వడ్డిస్తున్న వార్తలు ఆ తరహా హోటళ్లకెళ్లే చాలామందిని వెనక్కులాగాయి.

❖ ఇంట్లో వంటవని సులభం చేసేందుకు వచ్చిన 'రెడీ మిక్సులు' 'రెడీ టు ఈట్' వంటకాలు పెద్దగా ప్రజాదరణకు నోచుకోలేదు.

❖ ఇంట్లో వంట చేసుకోగలిగినా, చేసిపెట్టే వాళ్లున్నా 'కర్రీ'లకు మాత్రం డిమాండు తెగ పెరుగుతోంది. ఇంకా అటువంటి అవకాశం లేని ప్రాంతాలలో మాత్రం చిన్న మెస్‌లు పెద్ద బిజినెస్ చేస్తున్నాయి.

❖ ఏదో రకంగా నెలకి ఒకటి రెండుసార్లు బయటకెళ్లి టిఫిన్లో, భోజనమో చెయ్యడం చాలామందికి అలవాటైంది.

ఇంట్లో వంట చేస్తున్నారా...

అచ్చంగా అమెరికా నుండి నేరుగా వచ్చిరాలిన కెంఫ్‌సీలు, మెక్‌డొనాల్డ్‌లు అటుకాలేజీ కుర్రకారు నుండి కార్లున్న ఆసామీల వరకు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. వీటిలో అమెరికావి ఒక రకంగా చాలా ఖరీదైన బాపతే. అయినా వీటికి ఎగబడే జనాలను చూస్తే అసలు ఇళ్లలో ఎవరైనా వంటలు చేస్తున్నారా అనే అనుమానం రాకమానదు. అంటే దీనర్థం ప్రజలు పెరిగారా? వారికి తిండి యావ పెరిగిందా? ఖర్చుపెట్టే స్తోమత పెరిగిందా? వండి చేసుకోలేనంత బద్ధకం పెరిగిందా? ప్రజలు పెరిగారు, ఖర్చుపెట్టే స్తోమతా పెరిగిందని అర్థమౌతోంది. బంజారాహిల్స్‌లో 'ఒహ్రీ' రెస్టారెంటుకు జనాలు కార్లలో బార్లు తీరుతున్నా హిమాయత్‌నగర్‌లోని మినర్వా ముందు భోజనానికి పడిగాపులు పడుతున్నా మనుషులు మచ్చుకైనా కనిపించని మాదాపూర్ రోడ్లకు ఇరువైపులా చెట్లకంటే ఎక్కువగా రెస్టారెంట్లు పుట్టినా అందుకు కారణం ఖర్చు పెట్టే స్తోమత ఉంటే అవసరం లేనిదైనా అవకాశంగానే అగుపించడం.

అందుకే 'ఐటి' ఉద్యోగి నూటాఎనభై రూపాయల ఎగ్జిక్యూటివ్ బఫే తింటే మామూలు వాళ్లు పన్నెండురూపాయల వెజ్‌పులావ్ లాగిస్తారు.

పానీపూరీ తప్పనిసరి'' అందా అమ్మాయి.

ఇలా బయట ఆహారం తినడంవల్ల ఆరోగ్యం దెబ్బతింటుందనే ఆలోచన ఎవరికీ కలుగుతున్నట్లు లేదు.

"పెద్ద హోటళ్లలో అయితే మిగిలిపోయిన పదార్థాలు దాచుకునే సౌకర్యం ఉంటుంది. కాబట్టి పాచిపదార్థాలు రావచ్చు. మా దగ్గర అంత సరుకూ ఉండదు. ఆ సౌకర్యాలూ ఉండవు' అని తమ దగ్గరి ఆహారం ఏ విధంగానూ నిలువ ఉండదని, తాజాదని చెప్తున్నాడు కూకట్‌పల్లిలోని కర్రీపాయింట్ నడిపే రెడ్డి.

"ఈ చికెన్ ఈరోజు అమ్ముడవ్వవలసిందే. ఒకటోరెండో పీసులు మిగిలితే మేమే తినేస్తాం గానీ, దాన్ని మళ్ళీ రేపు తీసుకురాం" అన్నాడు అహ్మద్ అనే వంటగాడు. అతను చైనీస్ ఫాస్ట్‌ఫుడ్ బండి నడుపుతున్నాడు.

"అయితే కక్కుర్తి పడేవాళ్లు అక్కడక్కడా ఉంటారు" అని చెప్పాడు అతనే మళ్ళీ.

నిజానికి కూడా ఇటువంటి చిన్న ఆహారశాలల వల్ల పెద్ద ఇబ్బందేమీ లేనట్లే ఉంది. ఉంటే అవి ఇంత విజయవంతం అయ్యేవి కావు. ఇంత సంఖ్యలో పెరిగేవీ కావు. ఏదేమైనా నగర ప్రజలకు పలురకాల రుచులు, పలురకాల అవకాశాలు, వంటపనిని సులువు చేసుకునే మార్గాలు దండిగానే ఉన్నాయి.

ఆరోగ్యం



డా॥ఎన్ ఉపేంద్ర కుమార్,
కన్సల్టెంట్ యూరాలజిస్ట్ అండ్ ఆంద్రాలజిస్ట్,
డాక్టర్ రామయ్యాస్ ప్రమీల హాస్పిటల్స్,
యూరాలజీ, నెఫ్రాలజీ సెంటర్,
బషీర్‌బాగ్, హైదరాబాద్.
9848707015.

అతిమూత్ర వ్యాధికి చికిత్స

గతవారం అతిమూత్ర వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకున్నాం. ఈ వారం చికిత్స గురించి డాక్టర్ ఏం చెబుతున్నారో చూద్దామా...

అతి మూత్ర వ్యాధికి పరిష్కారంగా మొదలే శస్త్ర చికిత్స చేయరు. మొదట బ్లాడర్ ట్రైనింగ్ లేదా బిహేవియరల్ ట్రైనింగ్‌తో ప్రారంభిస్తారు. తరువాత ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచిస్తారు. చికిత్సలో భాగంగా మందులు కూడా ఉంటాయి. అప్పటికీ తగ్గకుంటే శస్త్ర చికిత్స చేస్తారు.

బ్లాడర్ ట్రైనింగ్ లేదా బిహేవియరల్ ట్రైనింగ్

ఈ వ్యాధితో బాధపడుతున్నవారు మూత్రం వచ్చినప్పుడు మొదటి రోజు కనీసం మూడు నిమిషాలపాటు మూత్రం ఆపుకోవడానికి ప్రయత్నించాలి. ఇలా రోజుకు రెండు నిమిషాల చొప్పున పెంచుకుంటూ పోవాలి. ఇలా రెండు నుంచి మూడు నెలలు ప్రాక్టీస్ చేస్తే కనీసం పదిహేను నుంచి ఇరవై నిమిషాల పాటు ఉంచుకోగలుగుతారు. ఈ పద్ధతిని అవలంబిస్తున్నవారు టీలు, కాఫీలు, పళ్లరసాలు, మసాల, కారం పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి. రోజుకు 1.5 లీటర్ల కంటే ఎక్కువ నీళ్లు తాగకూడదు.

మందులు : బ్లాడర్ ట్రైనింగ్ లేదా బిహేవియరల్ ట్రైనింగ్ పద్ధతి ద్వారా తగ్గకుంటే మందులు వాడాల్సి ఉంటుంది. డాక్టర్ సలహా మేరకు యాంటి కోలినిజరిక్స్ మందులను వాడాలి. ఇవి మూత్రాశయ కండరాలను సడలిస్తుంది. మందుల వాడకం వల్ల మూత్ర విసర్జన పంపింగ్ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. వ్యాధి ఉన్నవాళ్లకు మూత్రాశయంలో వంద మిల్లీలీటర్లు చేరితే వెంటనే మూత్రవిసర్జనకు వెళ్లాలనిపిస్తుంది. అదే మందులు వాడిన వాళ్లలో 350 మిల్లీ లీటర్ల నుంచి 500 మిల్లీలీటర్లు నిండుకున్నా ఏమంత ప్రభావం అనిపించదు. మూడు నెలలపాటు ఈ మందులను క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది.

శస్త్ర చికిత్స : మందులతో తగ్గకుంటే న్యూరో మాడ్యులేషన్ న్యూరో స్టిమ్యులేషన్ పద్ధతిలో శస్త్ర చికిత్స చేస్తారు. వెన్నెముక నుంచి మూత్రాశయానికి చేరే ఎస్2, ఎస్3, ఎస్4 నరాలను ఉత్తేజపరుస్తారు. దీనివల్ల మూత్రాశయంలో ఎక్కువ మూత్రం చేరినా వెంటనే మూత్ర విసర్జనకు వెళ్లాలనిపించదు.

పేస్‌మేకర్ (న్యూరో మాడ్యులేటర్) : చాలా సార్లు గుండెలో నొప్పి వస్తుంటే గుండెలోనే పేస్‌మేకర్ అమరుస్తారు. అలాగే అతిమూత్ర వ్యాధిని నివారించడంలో కూడా పేస్‌మేకర్ ఉపయోగించే పద్ధతి ప్రస్తుతం అందుబాటులో ఉంది.



బ్లాడర్ అగ్మెంటేషన్ సిస్టోప్లాస్టి : ఈ పద్ధతిలో మూత్రాశయాన్ని రెండు భాగాలు చేసి, ఈ మధ్యలో పేగును అమరుస్తారు. దాంతో మూత్రాశయ కండరాలు, పేగు కండరాలు కలుసుకుని మూత్రాశయ సామర్థ్యం పెరుగుతుంది.



కథ

నేలంటి మధు

అంతిమ తీర్పు 'ఆమె'దే

చిలుకా గోరింకలు గుసగుసగా ఊసులాడుకుంటూ ఆనందాలు పంచుకునే సాయంత్రం వేళ.

తన ఇంటి ముంగిట విశాలమైన తోటలో పూలచెట్ల మధ్యన పసుపు పచ్చని చీరలో నిండుగా నిల్చున్న శృతి వాటిని చూస్తూ తన్మయత్వంలో మునిగిపోయింది.

ఇంతలోనే ఇంట్లోంచి వినవచ్చిందో ఆర్తనాదం 'అమ్మా...ఆఁ...ఆఁ...ఆ...' అంటూ బాధగా.

బరువుగా ఉన్న పొట్టతో ఇబ్బందిపడుతూ వడివడిగా ఇంటివేపు నడిచి గుమ్మంలోని దృశ్యం చూసి విచలితురాలయింది.

భర్త సుధాకర్ పనిమనిషి భారతి జుట్టు పట్టుకుని లోపల్నుంచి ఈడ్చుకుంటూ వచ్చి బయటకు నెట్టాడు. భారతి తల ఒక్కుదుటున గుమ్మానికి కొట్టుకోవడంతో రక్తం కారుతోంది.

శృతి లాగానే భారతి భర్త నీలాద్రి కూడా పరిగెత్తుకుంటూ వచ్చాడు. ఆ దృశ్యం చూసి ఆశ్చర్యపోయి కంగారుగా అడిగాడు "ఏమయ్యిందే...?" అంటూ.

"ఏం జరిగిందా?! దాని మెళ్ళోని గొలుసు చూడు... ఇది నా ఇంట్లో దొంగతనం చేస్తూండగా చూశాను కాబట్టి సరిపోయింది. పోనీ పాపమని తెచ్చి మిమ్మల్ని ఇంట్లో పెట్టుకుంటే బొత్తిగా కృతజ్ఞత లేదు. వెంటనే నా ఇంటి నుంచి వెళ్ళిపోండి. ఇంకొక్క క్షణం ఈ దొంగ మొహంగానీ నువ్వుగానీ ఇక్కడుండడానికి వీల్లేదు.. వెంటనే వెళ్ళండి" అంటూనే విసురుగా బయటకు వెళ్ళిపోయాడు సుధాకర్.

శృతి ముందుకు వచ్చి భారతిని లేపడానికి ప్రయత్నించింది.

ఏడుస్తూ ఆమె కాళ్ళమీద పడింది భారతి.

నీలాద్రి సహాయంతో భారతిని ఇంట్లోకి తీసికెళ్ళి "ఊరుకో... ఏడవకు" అంటూ ఓదార్చింది. ఏడుపు ఆగే దాకా చూసి అడిగింది ఆదుర్దాగా "అసలేం జరిగింది?" అని.

తన భార్య దొంగతనం చేసిందంటే నమ్మలేకపోతున్నాడు నీలాద్రి. ఏం జరిగి ఉంటుందో కొద్దిమేర ఊహించుకోగలుగుతున్నాడను. కాబట్టే మొహంలో కోపం కనిపిస్తోంది.

దుఃఖం కారణంగా గొంతు పూడుకుపోయింది.

తడబడే మాటలతో భారతి చెబుతూండగా ఆ మొహంలోని భయం దీపం వెల్తురులో అస్పష్టంగా అయినా బాగానే కనిపిస్తోంది.

❖ ❖ ❖

కరెంటు లేకపోవడంవలన హాల్లో క్యాండిల్ వెలిగిస్తోంది భారతి.

"శృతీ" బెడ్‌రూంలోంచి కేకేశాడు సుధాకర్.

"అమ్మగారు తోటలో ఉన్నారండీ" చెప్పింది భారతి.

"ఇంట్లో లేదా అయితే మంచిదే..." అంటూ గదిలోంచి బయటకు వచ్చాడు.

చుట్టూ చూస్తూ "వాతావరణం హుషారెక్కించేలా హాయిగా ఉంది కదూ..." అంటూనే భారతి ముందుకు వచ్చి నిల్చున్నాడు.

'ఏమిటా...!?' అనుకుంటూ అతని వైపు చూసిన భారతికి ఆ కళ్లల్లో కనిపిస్తున్న భావం అర్థమైంది.

అనుమానంగా చూస్తూనే "ఏమిటి సార్...?" అనడుగుతూ వెనక్కి జరిగింది.

ముందుకు జరిగి ఆమెకు మరింత దగ్గరగా వచ్చిన సుధాకర్ తన మెడలోని గొలుసు తీసి చటుక్కున ఆమె మెడలో వేశాడు.

ఆమె కళ్ళల్లోకి చూస్తూ "నువ్విప్పుడు ఎంత అందంగా ఉన్నావో తెలుసా?" అంటూనే మొహాన్ని రెండు చేతులతోనూ అందుకోబోయాడు.

ఆ చేతుల్నుంచి తప్పించుకుంటూ పక్కకి...మరింత వెనగ్గా జరిగింది భారతి.

అతను వేగంగా అడుగులు వేసి సమీపంలోకి వచ్చి ఆమె భుజాన్ని పట్టి తన వైపుకు లాగాడు.

బలమంతా ఉపయోగించి అతన్ని దూరంగా నెట్టేస్తూ "చెయ్యేస్తే మర్యాదగా ఉండదు" అని చెప్పిందామె.

అయినా వదలని అతను "శృతి లేదుగా ఏం కాదులే...!!" అంటూ చెంపను సుతారంగా తాకాడు.

"చెప్తుంటే నీక్కాదూ...? ఇంకోసారి మీద చేయివడితే చెంప వగిలిపోద్ది" గట్టిగానే హెచ్చరించిందామె.

అయినా కూడా ఆమె మొహంలో కనిపించిన భయాన్ని చూసి రెచ్చిపోయిన సుధాకర్ "నా భార్య అందుబాటులో లేదని నిన్ను రమ్మంటున్నా... ఆమాత్రానికే అంత పొగరా...?" అసహనంగా గద్దించాడు.

ధైర్యం కూడగట్టుకుంటూ "నా మొగుడు నీ పెళ్ళాన్నిలాగే రమ్మంటే నువ్వేం చేస్తావ్?" తెగింపుగా అడిగిందామె.

ఆ మాటతో దెబ్బతిన్న అతని కళ్ళు రౌద్రంగా మారాయి. నడమంత్రపు సిరి తెచ్చిన పొగరు, విజయాలు సాధిస్తూ ఉన్న వగరు కలసిన 'అహం' అతణ్ణి ఒళ్ళు మరిచేలా చేసింది.

"కూటికి గతిలేని దరిద్రపు ముం... ఎంత పొగరే నీకు?" అంటూ జుట్టు పట్టుకుని గుమ్మంలోంచి బయటకు ఈడ్చుకు వచ్చాడామెను.

భారతి వెక్కుతూ అలా జరిగిందంతా చెప్పేసరికి నీలాద్రి కళ్ళు ఎరుపెక్కాయి. "ఆడు బయటెంత జల్సాగా ఉంటాడో నాకు మాబాగా తెల్సు. ఇలాంటోడనే ఈ ఇంట్లోంచి ఎల్లిపోదారని ఎన్నాల్లనుంచో చెప్తున్నా ఇన్లేదు నువ్వు" కోపంగా అన్నాడు.

భర్త మొహంలోకి నిస్సహాయంగా చూసింది భారతి.

"ఇప్పటికైనా తెల్సింది కదా ఆడెంత ఎదవో... ఎంటనే ఎల్దాం పద" అంటూ భారతి చేయిపట్టి లాగాడు.

శృతి వైపూ... ఎత్తుగా కనిపిస్తున్న ఆమె పొట్ట

వైపూ చూసి "ఇలాంటి మడిసిని వదిలి ఎలా వెల్తాం...?" అని అర్ధంచేసుకోమన్నట్లు భర్త వేపు చూసింది భారతి.

అంతా అర్థమయిందిలే అన్నట్లు చూస్తూ "అయితే ఇక్కడే సావు" అనేసి కోపంతో వడివడిగా బయటకు నడిచాడు.

ఏమీ చేయలేని అసహాయతతో కన్నీరు కారుస్తూ చూస్తోంది శృతి.

తన భర్త ఇలాంటి వాడని తెలిసీ ఏమీ చేయలేని నిస్సహాయురాలైన 'అబల' ఒకరు.

ఇంత జరిగినా నెలలు నిండిన ఇల్లాలిని ఒంటరిగా వదిలి వెళ్ళలేని 'నెలత' ఇంకొకరు.

లైటు లేని ఆ గుడ్డి వెలుతురులో వారిద్దరూ ఎంత సేపున్నారో...

ఇంతలోనే...

శృతి కడుపులో నన్నగా కదలిక మొదలయింది. కొద్దిసేపట్లోనే నొప్పులుగా మారాయవి. పొట్టపై చేతులు తడుముకుంటూ బాధగా పెట్టిన ఆ మొహం చూడగానే అర్థమయింది భారతికి. ఆమెలోని మాతృమూర్తి ఆతృతపడింది.

అప్పటివరకూ జరిగింది మర్చిపోయి... ఏమీ జరగనట్లుగానే "నొప్పులొస్తున్నాయా?" అనడిగింది.

పురిటి నొప్పులు అవునో కాదో తేల్చుకోలేక అవునూ...కాదు...కు మధ్యస్థంగా తలూపింది శృతి. ఆమె నీరు నిండిన కళ్ళల్లో 'అపరాధ భావం' కనిపిస్తోంది.

కొత్త జీవిని ప్రపంచానికి బహూకరించడానికీ... తాను పునర్జన్మ పొందడానికీ పడే బాధ తెలిసిన భారతి ఇక ఆలస్యం చేయదలచుకోలేదు.

బయటికొచ్చి చూసింది. అక్కడెవరూ లేరు. తన భర్త కోపంతో సారా కొట్టుకెళ్ళుంటాడు.

ఆ రాత్రి వేళ రోడ్డుమీద మనుషుల కదలిక కానీ వాహనాల చప్పుడు కానీ లేదు.

ఏదైనా బండి వస్తుందని చూడడం నిరాశకి చుట్టంలా ఉంటుంధని అనుకున్న భారతి లోపలికి వెళ్ళి మెల్లగా శృతిని నడిపించుకుంటూ వచ్చి నీలాద్రి వదిలేసి పోయిన రిక్షా ఎక్కించింది.

గేటు దాటి రోడ్డుమీద కొద్ది దూరం రిక్షాను లాగిన భారతికి ఓపిక నశించింది. ఎవరైనా వస్తే బాగుండును అనుకుంటూ నిరాశావాదం నుంచి ఆశావాదంలోకి ప్రయాణిస్తున్నట్లు ఆ ఎగుడు రోడ్డుపై బలమంతా ఉపయోగిస్తూ రిక్షా లాగుతోంది.

నాలుగైదు గజాలు ముందుకు సాగిన ఆమెకు ఎదురుగా పెద్ద వాహనమేదో వస్తున్నట్లు హెడ్‌లైట్లు కనిపించాయి. ఆమె కళ్ళల్లో కొండంత ఆశ.

రిక్షాను పక్కకు ఆపి రోడ్డు మధ్యకు వెళ్ళి ఆపమన్నట్లుగా చేయి ఊపింది.

వేగంగా వచ్చిన కారు ఆమెను చూసి సడన్ బ్రేక్‌తో ఆగింది. అది సాక్షాత్తూ సుధాకర్ కారే. అతనే డ్రైవ్ చేస్తున్నాడు. ఎదురుగా నిల్చున్న భారతిని చూడగానే మత్తులో మర్చిపోతున్న 'అహం' మరోసారి తన్నుకొచ్చింది. ఎరుపెక్కిన కళ్ళతో చూస్తూ ఆమెను తప్పించుకుంటూ కారును ముందుకు దూకించాడు.

పక్కనే ఉన్న రిక్షా కానీ... అందులో మూలుగుతూ ఉన్న తన భార్య కానీ కనిపించలేదు.

ఓ పదిగజాలు అతనలా ముందుకు వెళ్ళాడో లేదో... రిక్షాలోంచి "అమ్మా..." అంటూ వినిపించిన కేకకు అదిరిపడి కారును ఆపాడు. అనుమానంగా వెనక్కి వచ్చిన అతనికి భార్య కనిపించింది. పరిస్థితి అర్థమయింది.

వెంటనే కారు దిగాడు. ఏ మాత్రం సందేహించకుండా భారతి సహాయంతో శృతిని కార్లోకి చేర్చాడు. భారతి కూడా వెనుకాముందూ ఆలోచించకుండా అతన్ని అనుసరించింది.

అయితే... హాస్పిటల్‌కు చేరకముందే బాబుకు జన్మనిచ్చి అచేతనంగా పడిపోయింది శృతి.

డాక్టర్లు చెప్పాక గానీ తెలియలేదు వారికి శృతి శాశ్వతంగా అచేతనమైనట్లు.

ఆ మాట వింటూనే శృతిమీద పడి బావురుమందింది భారతి.

సుధాకర్ నిశ్చేష్టుడిలా నిలబడ్డాడు.

❖ ❖ ❖

దహన సంస్కారాలు అయ్యేదాకా భారతి వద్దే... ఆమె ఇంట్లోనే ఉన్నాడు శృతికి పుట్టిన పసికందు. మరుసటిరోజు ఇల్లొదిలి వెళ్ళడానికి నిశ్చయించుకున్నారు వారు.

రిక్షాలో సామానంతా సర్దిన నీలాద్రి బాబును ఇంట్లో వదిలి రావడానికి వెళ్ళిన భార్యకోసం ఎదురు చూస్తున్నాడు.

ఇంతలో బాబును చేతుల్లో పొదుముకుంటూ ఎదురుగా వచ్చాడు సుధాకర్.

ఆ వెనుకే ఉంది భారతి.

"క్షమించు నీలాద్రీ... నా తప్పుడు ప్రవర్తనకు చింతిస్తున్నాను. వీడు మీ బాబే అనుకోండి. పోయిన మీ కొడుకే తిరిగి వచ్చాడనుకుని నేను చేసిన తప్పుకు నన్ను క్షమించి బాబును పెంచుతూ ఇక్కడే ఉండిపోండి" అంటోన్న సుధాకర్ కళ్ళల్లో నీరు చిప్పిల్లింది.

అతని చేతుల్లోని బాబు కూడా 'మీరు వెళ్ళడానికి వీల్లేద'న్నట్లు ఏడుపందుకున్నాడు.

అవసరంకోసం అంతస్తులు దిగి వాస్తవాన్ని గమనించింది అతని 'అహం'.

భారతి నీలాద్రి వైపు చూసింది.

అతను రిక్షాని వెనక్కి తిప్పుతున్నాడు. అతని ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న భారతి బాబుని అందుకుని ముద్దుపెట్టింది.

రెండు చేతులూ జోడించి వారివైపు చూస్తున్నాడు సుధాకర్.

'నాది నాది అనుకున్నది నీది కాదురా...నువు రాయన్నది ఒకనాటికి రత్నమౌనురా...' అని దూరంగా ఎఫ్.ఎం.రేడియోలో పాట వినిపిస్తోంది.

అహం అడుగంటిన సుధాకర్ భారతిలోని మాతృత్వాన్ని మాత్రమే చూస్తున్నాడిప్పుడు. అతని మొహంలో పశ్చాత్తాపం కనిపిస్తోంది స్పష్టంగా



అవీ... ఇవీ

వాడెంతో ముచ్చటపడి సెల్ కొనుక్కుంటే... అన్ని గుళ్లకూ వెళ్లి పూజలు చేయించుకుని రమ్మన్నారి! అది పోగొట్టుకుని వచ్చాడట పాపం!!
బాలం
అచ్చే... ఆఫీస్ బాయిలు సెల్‌ఫోన్లు వాడకూడదని కాదు... నా కన్నా కాస్ట్లీ ఫోన్లు నా ముందు వాడొద్దు అంటున్నానోయ్!!
ఆఫీసర్
-బాలం
నీకు పని చెప్పాలని వారం రోజులుగా పిలుస్తున్నా... వన్ మినిట్ ఫోన్లు ఒప్పుకోం చేస్తున్నాయని.... వన్ మినిట్ నాకు ఫోనొస్తుంది మళ్లీరా!!
ఆఫీసర్
-బాలం
యాహ్... దట్స్ గుడ్... OK..!!
WOW
... పిచ్చివాడు కాదు బామ్మా చెవిలో హెడ్‌ఫోన్స్ పెట్టు కుని... సిటీలో అలా మాట్లా డుకుంటూ పోతార్లే!!
-బాలం
ఏం రింగ్‌టోనయ్యా అది... నీకు ఫోన్ చేసి నప్పుడల్లా 'నా పాపం పండెను నేడు.. నా భరతం పడతా చూడు' అని వినిపిస్తోంది... ఏమిటా నీ ఉద్దేశ్యం!!
BOSS
-బాలం
వన్ మినిట్ డియర్.. రెండు వేల రూపాయల రీచార్జ్‌కార్డ్ అయిపోయింది... ఇంకో కార్డ్ వేసుకుని మిస్‌కాల్ ఇస్తా...!!
కాలేజ్
బాలం
ఏందిబే... పోగొట్టుకున్న సెల్ కోసం...ఇంకా ఎంక్వయిరీ చేస్తున్నావ్.. నాకు తిక్కరేగితే అప్పుసు కనుక్కుని వచ్చి కొడతా జాగ్రత్త!.. ఫోన్ పెట్టేయ్!!
COIN
బాలం
మీ పిసినారి బుద్ధి తగలడ!... మీ పర్సు పోయినప్పుడు కూడా పోలీసులకు మిస్‌కాల్ చేసి, వాళ్లు ఫోన్ చేస్తే రిపోర్ట్ ఇవ్వాలను కోడం దారుణమండి!!
-బాలం

చల్తే... చల్తే

డా॥ జె పి వైద్య

ఎవర్‌గ్రీన్ పాటల జాదూగర్ హేమంత్‌కుమార్

బరువైన ఆడంబరాల శబ్దధారలు... వెన్నెలరాత్రులలో డాబామీద మల్లెపూల పందిళ్లూ... పదాల పోహళింపులూ... స్వరాల మేళవింపులూ... ఆయన గురించి రాయాలంటే 'ఇవేమీ' అవసరం లేదు. రసికత ఉన్న 'కాన్ - సేన్'ల మైతే చాలు. అదీ కానివారు ఈ పాటలు వినండి. 'యా దిల్‌కి సునో దునియా వాలో...' (అనుపమ - 1966), 'న ఏ చాంద్ హోగా...' (షర్త్ - 1954), 'ఏ నయన్ డరే డరే...' (కోహ్ - 1964), 'బేకరార్ కర్‌కే ముఝే యు న జాయియే...' (బీస్ సాల్ బాద్ - 1962) ఇవి చాలు...

వీటిలో ఏ ఒక్కపాట రేడియోలో వచ్చినా, క్షణంసేపు అలాగే నిలబడిపోయి, చేస్తున్న పనిని మరిచిపోయే రసికులూ ఉన్నారు. పూర్తి పాటను కళ్లు మూసుకుని విని, మైమరిచిపోయి మౌనంగా నిలబడిపోయే 'దీవానా'లూ ఉన్నారు.

లతామంగేష్కర్ ఒకసారి ఘోరంగా జబ్బు పడింది. 'గొంతుపోయిందిలా ఉంది. మళ్లీ పాడగల్గుతానో లేదో...' అని తీవ్రంగా ఆలోచించింది. బెంగటిల్లింది. సినిమా పాటల రికార్డింగ్‌కు చాలారోజులు దూరంగా ఉండిపోయింది. ఆమె ఆత్మవిశ్వాసానికి తీవ్రవిఘాతం కలిగించిన రోజులవి. సినిమా నిర్మాణం ఎంతో ఖర్చుతో కూడుకున్నపని గనుక రోజుల తరబడి ఎదురుచూసే ఓపిక ఉండదు సినీ ప్రపంచంలో...

'ఆమెకోసం నెలలైనా ఫర్వాలేదు. వేచి ఉంటాను. కానీ ఆమెతోనే పాడిస్తాను' అని భీష్మించుకున్నాడాయన.

నెలలు గడిచాయి. రిహార్సల్స్ సాగాయి. గొంతుపోయిందన్న బెంగతో, బాధతోనే లత పాడింది. రిహార్సల్స్‌నే ఏకంగా రికార్డు చేయించాడాయన. రికార్డును చూసి లత మొహం ఆనందభాష్పాలతో వికసించింది.

తెరవెనుక రికార్డింగ్ రూంలోసాగిన ఈ తతంగం సినీ రసికులకు తెలియక పోవచ్చు కానీ, నేటికీ సొంతంగా ఆస్వాదించే ఆ హాంటింగ్ మెలోడీని వారెప్పుడూ మరిచిపోలేరన్నది అక్షరాలా సత్యం. ఆ గీతం 1962 లో 'బీస్‌సాల్ బాద్' సినిమాకోసం సోహనీ రాగంలోని 'కహి దీప్ జలే కహి దిల్...' సంగీత దర్శకుడే గాయకుడైతే గీతం పూర్తి రసస్ఫూర్తితో త్వరగా పట్టుబడుతుంది. గాయకుడే సంగీత దర్శకుడైతే అతడు సృష్టించే గీతాల్లోని కొన్ని పట్లు అతని గాత్రధర్మానికి దగ్గరగా ఉంటాయి" అన్నది సంగీతం గురించి సంగీతజ్ఞులు అనుకునే మాట.

హేమంత్‌కుమార్ అలాంటి రసజ్ఞ సంగీత దర్శకుడు. గాయకుడూ, నిర్మాత కూడా! రవీంద్ర సంగీతాన్ని మనసారా ప్రేమించి ఆరాధించాడాయన. పూర్తిపేరు హేమంత్‌కుమార్ ముఖర్జీ (1920-1989). తళుకుబెళుకుల అందాల స్వప్ననగరి ముంబాయి కన్నా రవీంద్ర సంగీత రసాస్వాదన ఉన్న 'కొలకతా'ను అభిమానించిన సంగీత పూజారి ఆయన. సినిమాసంగీతంతో పాటు వ్యక్తిగత పాటల కచ్చేరీలనూ అభిలషించిన మధురగాయకుడు 'హేమంత్‌దా'

రవీంద్ర సంగీతాన్ని - రసికుల సాన్నిధ్యాన్ని మనసారా వాంఛించిన దిల్‌దార్ సంగీతదర్శకుడాయన. 'నాగిన్'లో 'తన్‌డోలే మేరా మన్ డోలే...'లాంటి అద్వితీయమైన గీతంతో రాత్రికి రాత్రే అలనాటి మేటి సంగీత దర్శకుల వరుసలోకెళ్లి, అక్కడే సుఖాసీనుడై పోయాడు. హేమంత్‌కుమార్ సంగీతం 'నాగిన్' కు హైలైట్. అనుకుంటే లత గొంతు వైజయంతీ మాల నటన, నాట్యం ఆ సినిమాకు 'న భూతో న భవిష్యత్' అనిపించి మైలురాయిలా నిలబడ్డాయి. 'నాగిన్'లో గీతాలను గమనించండి. రసాస్వాదన కోసం రాగరాగిణీల పరిచయం అవసరం లేదు. 'సున్ రసియా కాహెహో జలాయే జియా...', 'మేరా బదలీ మే ఛుప్ గయా చాంద్ రే...', 'తేరీ యాద్‌మె జల్ కర్ దేఖ్‌లియా...', 'ఊంచీ ఊంచీ దునియాకే దివారే సైంయా తోడ్‌కే మై ఆయీ హూ తేరే లియే సారా జహా ఛోడ్‌కే...' ఇవేవీ నచ్చకపోతే 1958 'బినాకా గీత్ మాలా' సర్తాజ్‌గీత్‌ను ఆలకించండి.

'హై అప్నా దిల్‌తో ఆవారా'

ఎవర్‌గ్రీన్ హీరో దేవానంద్ 'సోలాం సాల్'లో గున్‌గునాయించిన ఆ ఎవర్‌గ్రీన్ గీతం రేడియోమీద విన్పించినపుడల్లా మనలాంటి బాత్‌రూం పాటల బావతు గాళ్లంకూడా గోలగోలగా పాడుకుంటాం. కాదూ లేదూ అనే వాళ్లకు ఒకే మాట... ఆ రోజుల్లో ఏ కాలేజీ ఫంక్షన్లోనైనా 'మౌత్ ఆర్గాన్' మీద ఈ ధున్‌నే పాడేవాళ్లు కాలేజీ యువకులు. వాళ్లు ఇప్పుడు 'స్వీట్ సిక్స్టీ' వాళ్లైతే మాత్రమేం?! హేమంత్ పాటలజాదూ 'ఎవర్‌గ్రీన్' కదా!

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

హిప్నో కమలాకర్

ఉద్యోగం చేసే స్త్రీలు చాలామంది ఎంతో హుషారుగా ఉంటున్నారు. కానీ నేనలా ఉండలేకపోతున్నాను. అటు ఉద్యోగం, ఇటు ఇంట్లో పిల్లలు, సంసార బాధ్యతలతో అలసిపోతున్నాను. మానసికంగా విసుగుపుడుతోంది. అన్నీ సజావుగా సాగాలంటే ఎలా ప్లాన్‌చేసుకోవాలి?

\- రవళి

అన్ని విషయాలూ చక్కబెట్టుకుంటూ రిలాక్స్ అవాలంటే ఎవరికైనా కష్టమే. దగ్గరి బంధువులలో ఎవరైనా ఉంటే తెచ్చుకోండి. లేదా ఇంట్లో ఒక పనిమనిషిని పెట్టుకోండి. పనిలో మీవారి సహాయం తీసుకోండి, ఎంతపని ఉన్నా సమయానికి నిద్ర, సరైన భోజనం మట్టుకు అశ్రద్ధ చేయొద్దు. ఎక్కువ మంచినీరు తాగడం, పండ్లు తీసుకోవడం చేయాలి. టీవీ చూడటం కన్నా పాటలు వినడం మంచిది. ముఖ్యమైన పనులను ముందుగా చేసి మిగిలిన పనులను నెమ్మదిగా చేయండి. పిల్లలకు 10, 12 ఏళ్ళు ఉంటే వారు చేయగలిగే పనులు వాళ్లకు అప్పగించాలి. వాళ్ళకు పనులెలా చేయాలో తెలుస్తుంది. మీకు సహాయంగానూ ఉంటుంది. ఇలా అన్నానని అన్ని పనులూ వాళ్లందరికీ పంచి మిమ్మల్ని తీరికగా కూర్చోమని కాదు. రిలాక్స్ అయ్యేందుకు ఇలా చేసి, తర్వాత మీరే టైమ్ క్రమబద్ధత చేసుకుని పనులు చేసుకుంటే కొంత అలసట తగ్గుతుంది.

గత పదిహేనేళ్ళుగా ఉద్యోగం చేస్తున్నాను. ఉద్యోగం అనేది నా దినచర్యలో ఒకటిగా మారింది. రెండు నెలల నుండి మావారు ఉద్యోగం మానేసి ఇంటిని, పిల్లల్ని చూసుకుంటూ ఉండు అంటున్నారు. నేను మానలేనని ఎంతగా చెప్పినా ఆయన అర్థంచేసుకోవడంలేదు. ఈ పరిస్థితిలో అతనికి నచ్చజెప్పడం ఎలాగో కాస్త చెప్పండి.

\- జయ, అనంతపురం.

ఆయన ఎందుకు మానేయమన్నారో వివరణలేదు. మీరెందుకు మాననంటున్నారో కూడా చెప్పలేదు. ఏదేమైనా ఆర్థిక ఇబ్బందులు లేకపోతే ఉద్యోగం మానవచ్చు. పిల్లల్ని చూసుకోవడం మంచిది. ఇది చాలా చిన్న విషయం. మీ వారిని మానేయమనడానికి కారణం ఏమిటో అడగండి. ఉద్యోగం ఎందుకు చేయాలనుకుంటున్నారో మీరు చెప్పండి. ఇద్దరిలో ఎవరి ఆలోచన ఇంటికి, పిల్లలకి శ్రేయస్కరమో చూడాలి. ముందు 'మనం' అనే ఆలోచన, తర్వాతే 'మన ఇష్టం'.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్లకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ శ్రీ హిప్నోకమలాకర్ తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైరాబాద్ - 500 020.

నేను ఒక ఆఫీసరుగారికి సెక్రెటరీగా చేస్తున్నాను. ఆయన డిజార్గనైజ్డ్ బాస్. నా షెడ్యూల్ సరిచేయరు. నాకు సహకరించరు, అస్తమానం ఫైళ్ళ వెదుకులాటతో టైమంతా సరిపోతున్నది. చాలా చికాకు వేస్తోంది. దయచేసి నాకేదైనా సలహా ఇవ్వండి.

\- అన్నపూర్ణ, విశాఖపట్నం.

మీరు రాసిందాన్నిబట్టి టైమ్‌కి విలువ ఇస్తారని అర్థం అవుతోంది. ఇది చాలా మంచి అలవాటు. అన్నిటికీ టైమ్ టేబులు వేసుకుని పనిచేయాలి. అది మామూలు పద్ధతి. మీరు రోజులో చేస్తున్నపని అంతా నోట్ చేసుకుని అది మీ బాస్‌కు చూపించడం. ఇది పని పెంచడం కాదు. అవసరమైనపుడు, ఫలానా ఫైల్ కావలసినపుడు నోట్‌లో చూసి ఆ ఫైల్‌ని లొకేట్ చేయడమనేది సులువుగా ఉంటుంది. కనుక చేస్తున్న పని ఆయనకు చెప్పాలి. ఎందుకంటే ఆయనకూడా పనిని షేర్ చేసుకుంటారు. ఆయనతో మాట్లాడేటప్పుడు పని ఎక్కువగా ఉంది అని ఆయన పర్మిషన్‌తోనే వాయిదా వేయండి. ఎలా ఆర్గనైజ్ చేసుకోవాలో సలహా ఇమ్మనాలి.

విజ్ఞాన వీచిక

21వ శతాబ్దపు అతిపెద్ద సవాలు

ఎస్. వెంకట్రావు

చెట్టుమీద ఒక వ్యక్తి తను కూర్చున్న కొమ్మనే నరుక్కుంటుంటే చూసిన జనం ఏమంటారు?...

పడవలో ప్రయాణిస్తున్న వ్యక్తి తన పడవకు తనే చిల్లులు పొడుస్తూ ఉంటేవాణ్ణి ఏమంటాం?...

ఈ మహా విశ్వంలో భూమి అనే ఏకైక నౌకమీద తేలిపోతూ, గంటకు 66,700 కిలోమీటర్ల వేగంతో ఎక్కడికో వెళ్లిపోతున్న మనిషి ఆ నౌకమీద నివసించడానికి వీల్లేని పరిస్థితులను చేజేతులా కల్పించుకుంటుంటే ఏమనాలి?

❁ ❁ ❁

ఈ విశ్వంలో కోటానుకోట్ల 'కాంతి సంవత్సరాల దూరం' (కాంతి సెకెనుకు సుమారు 3 లక్షల కిలోమీటర్ల చొప్పున ఒక సంవత్సరానికి ప్రయాణించే దూరం)లో విస్తరించి ఉన్న కోటానుకోట్ల నక్షత్ర సముదాయాలతో కూడిన కోట్లాది గెలాక్సీల్లోని ఒకానొక పాలపుంత గెలాక్సీలో సూర్యుడు అనే ఒక చిన్న స్వయం ప్రకాశక నక్షత్రం చుట్టూ తిరుగుతున్న కొన్ని చిన్న చిన్న పదార్థపు గోళాల్లో భూమి అనే ఒకానొక గోళంమీద నివాసం ఏర్పరచుకుని బతుకుతున్న 'తెలివైన' జీవులం మనం.

జీవులకు ఆవాసం ఇచ్చే భూమిలాంటి గోళాలు ఈ విశ్వంలో ఉండి ఉండవచ్చు. కాని ఇప్పటివరకు - మన విజ్ఞానానికి అందినంతవరకు - భూమ్మీదమాత్రమే జీవులున్నాయి. భూమ్మీద జీవులకు ప్రాణాధారం వాతావరణం. ఏ గ్రహంమీదా లేని ప్రత్యేక వాతావరణం భూమ్మీద ఉంది. విశ్వదృష్టితో చూస్తే భూమ్మీద వాయువులతో కప్పబడి ఉన్న పల్చటి దుప్పటే ఈ వాతావరణం. అంతా కలిపితే 200 కిలోమీటర్ల ఎత్తుండే ఈ వాతావరణం పొరలో చాలా కొద్ది ఎత్తువరకు మాత్రమే మానవుడు నివసించగలుగుతాడు. ఈ వాతావరణ పొర మానవులు బతకడానికి అవసరమైన ప్రాణవాయువు అందిస్తుంది. పీడనాన్ని కల్పిస్తుంది. సూర్యుని కాంతిని స్వీకరించి, భూమ్మీద నీటినీ, రసాయనాలనూ రిసైకిల్ చేసి జీవులు నివసించడానికి కావలసిన పర్యావరణాన్ని సృష్టిస్తుంది. సూర్యుడినుండి వచ్చే అతినీలలోహిత (అల్ట్రావయొలెట్) కిరణాలనుండి జీవులను రక్షిస్తుంది. మహావిశ్వంలోని లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతలతో పోలిస్తే భూమ్మీద ఉష్ణోగ్రతలు చాలా పరిమితమైన స్థాయిలో ఉండడానికి కారణం ఈ వాతావరణం పొరే. ఉదాహరణకు: భూమ్మీద ఇప్పటివరకు అత్యధికంగా రికార్డయిన ఉష్ణోగ్రత 57.8 డిగ్రీల సెల్సియస్. అత్యల్పం -89 (మైనస్ 89) డిగ్రీల సెల్సియస్. అంటే భూమ్మీద మొత్తం ఉష్ణోగ్రత రేంజి సుమారు 140 డిగ్రీల సెల్సియస్ అన్నమాట. ఈ విశ్వంలోని మహా మహా ఉష్ణోగ్రతలూ, మహా మహా చలి ప్రదేశాలూ, అతి తీక్షణమైన వాతావరణ పరిస్థితులతో పోలిస్తే భూమ్మీద వాతావరణం ఎంత సున్నితంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

❁ ❁ ❁

చాలా సున్నితమైన మన వాతావరణం ప్రమాదంలో పడిందని ఇటీవల అనేక శాస్త్ర పరిశోధనలు తెలియజేస్తున్నాయి. గతేడాది సైన్సు అభివృద్ధికి సంబంధించిన అమెరికన్ అసోసియేషన్‌లో శాస్త్రవేత్తలు భూ వాతావరణానికి ఎదురవుతున్న ప్రమాదాలగురించి తమ పరిశోధనల్లో వెల్లడైన ఈ కింది విషయాలు తెలిపారు.

1. భూగోళంమీద సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

2. ఉత్తర ధృవంలో సంవత్సరంలో 365 రోజులూ ఉండే ఆర్కిటిక్ మంచు క్రమంగా కరిగిపోయి, తరిగిపోతోంది. (గ్లోబల్ కార్బన్ ప్రాజెక్టు అనే పరిశోధనా సంస్థ ఇటీవల విడుదలచేసిన నివేదిక ప్రకారం మరో ముప్పయ్యేళ్ల తరువాత మానవుడు ఉత్తర ధృవం వద్దకు హాయిగా ప్రయాణం చేయవచ్చు. ఎందుకంటే అప్పటికి ధృవంలోని మంచుకరిగిపోయి నీరుగా మారుతుంది)

3. ఉత్తర ధృవంలోని మంచులో నివసించే తిమింగలాలూ, వాల్‌రస్‌లూ అంతరించిపోతున్నాయి.

4. మంచు కరిగి మంచినీరు చేరుతుండడం వల్ల ఉత్తరాది సముద్రాల్లో నీరు చప్పగా మారుతోంది.

5. సాగరాల్లో జీవులన్నిటికీ మూలాధారమైన 'ప్లాంక్టన్‌లు' అనే సూక్ష్మజీవులు గ్రీన్‌లాండ్, అలాస్కాలనుండి వేడినీటి దెబ్బకు తట్టుకోలేక మరింత ఉత్తరానికి పోతున్నాయి.

6. ఇజ్రాయిల్‌లో పనిచేస్తున్న బ్రిటిష్ శాస్త్రవేత్త గెర్రీ స్టాన్‌హిల్ సుదీర్ఘపరిశోధన అనంతరం ఇటీవల ఒక విషయాన్ని వెల్లడించాడు. వాతావరణంలో మార్పులవల్ల క్రమంగా భూమ్మీదకు దిగే సూర్యరశ్మి తగ్గిపోతోంది. దీనివల్ల భూమ్మీదకు దిగే ఉష్ణోగ్రత 1950తో పోలిస్తే ఇప్పుడు సగటున 22 శాతం తగ్గింది. ఈ దృగ్విషయాన్ని ఈయన 'గ్లోబల్ డిమ్మింగ్' అన్నాడు.

పైన చెప్పిన వాస్తవాలన్నీ చెబుతున్న దొకటే... మనకు ప్రాణదానం చేస్తున్న వాతావరణానికి ముప్పొస్తోంది. కారణం 'గ్లోబల్ వార్మింగ్' అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అంటే పరిశ్రమలూ, వాహనాలూ విడుదలచేసే కర్బన వాయువులు గాలిలో కలిసి భూమ్మీద వేడిని తిరిగి బయటకు వెళ్లకుండా అడ్డుకుంటున్నాయి. దాంతో క్రమంగా భూమి సగటు వాతావరణం వేడెక్కుతున్నది. దీన్నే 'గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్' అంటున్నారు. వాతావరణంలోని కార్బన్‌డైఆక్సైడ్ వాయువును పీల్చుకునే వృక్షాలు తరిగిపోవడం, అడవులను నరకడం కూడా భూమి వేడెక్కడానికి మరో కారణం.

భూ వాతావరణంలో 'హిమ యుగాలు' (ఐస్ ఏజెస్) అనేవి వస్తుంటాయి, పోతుంటాయి. పాతిక వేల సంవత్సరాల క్రితం వచ్చిన 'హిమ యుగం' అంతం కావొస్తున్నది కాబట్టి ప్రపంచ వాతావరణం వేడెక్కడం సహజమని ఇప్పటివరకు కొంతమంది శాస్త్రవేత్తలు వాదిస్తూ వచ్చారు. అదీ నిజమే. మనం హిమయుగాల మధ్య కాలంలో ఉన్నాం. కాని గత 8000 సంవత్సరాలుగా భూమి వేడెక్కడం వేరు, ప్రస్తుత గ్రీన్‌హైస్ ఎఫెక్ట్‌వల్ల వేడెక్కడం వేరు అంటున్నారు. గత యాభై ఏళ్లలో భూ వాతావరణం చాలా ప్రమాదకరంగా వేడెక్కుతోంది.

గ్లోబల్ వార్మింగ్‌వల్ల సముద్ర మట్టాలు పెరిగి తీరప్రాంతాల్లోని వందలాది పట్టణాలు మునిగిపోతాయి. పల్లపుప్రాంతాలన్నీ జలమయం అవుతాయి. కోట్లాదిమంది ప్రజలు నిరాశ్రయులవుతారు. వాతావరణంలో పెనుమార్పులు వస్తాయి. ఇప్పటికే భారతదేశంలో రుతుపవనాలు, పశ్చిమదేశాల్లో హరికేన్లూ వంటి వాటిపై దీని ప్రభావం ఉందని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. భూమి వేడెక్కడంవల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వర్షాలూ, భారీ వరదలు కొన్ని చోట్లా, దుర్భిక్షాలు కొన్ని చోట్లా సంభవిస్తాయి. చివరికి భూమి మానవ నివాసానికి యోగ్యం కాకుండా పోతుంది. ఇంత ప్రమాదకరమైంది కనుకనే ప్రపంచం గ్లోబల్ వార్మింగ్ సమస్యను చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలంతా కలసికట్టుగా కోరుతున్నారు. నిన్నటివరకు ఇవన్నీ కొందరు 'నిత్య ప్రమాదం గురించి ఆలోచించేవారు' (అలార్మిస్టులు) చేసే ప్రచారంగా కొట్టి పారేసినవారు కూడా ఇటీవల వస్తున్న శాస్త్ర పరిశోధనలు చూసి అభిప్రాయాలు మార్చుకుంటున్నారు. భూమి వేడెక్కడం నిజం... సముద్రమట్టాలు పెరుగుతుండడం వాస్తవం... ధృవాల్లో మార్పులు కనిపిస్తుండడం వాస్తవం.... ఈ వాస్తవాలు చూసిన విజ్ఞులు 'గ్లోబల్ వార్మింగ్ అనేది 21వ శతాబ్దపు ప్రధాన సమస్య' అని పేర్కొంటున్నారు. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు అనే విషయం మీదనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమస్యను పరిష్కరించడం సాధ్యమేనా, కాదా? ఇదీ మొదటి ప్రశ్న. సాధ్యమైతే పరిష్కారమార్గం ఏది అనేది రెండో ప్రశ్న. ఈ ప్రశ్నలకు సమాధానాలు మరోమారు తెలుసుకుందాం!

కొత్త పుస్తకాలు

నర్తనశాల

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి... ఈయన ఎందరెందరికో అభిమాన రచయిత. ఉట్టినే ఎవరూ ఎవర్నీ అభిమానించరు. ఆ భాష, భావజాలం కట్టిపడేస్తుంది. చాలామంది కథలు రాశారుగానీ ఎలాంటి సన్నివేశాన్నయినా కళ్ళకు కట్టినట్లు రాయడం శ్రీపాదగారికే చెల్లింది. వీలైనంతవరకూ రచయిత తలదూర్చడు. పాత్రలను మనముందు ప్రవేశపెట్టి రచయిత 'మీరే గమనించండి' అన్నట్లు మనకు వదిలేస్తాడు. అందుకే ఆయన రచనలన్నీ అంత రక్తికట్టిస్తాయి.

ఇతర కథల సంగతలా వుంచి రామాయణ, మహాభారతాలంటే మనవాళ్ళకు మరీ మక్కువ. వాటిని వ్యావహారికభాషలోకి అనువదించడమంటే మాటలు కావు. ఆ క్లిష్టమైన, కష్టమైన పనికి పూనుకున్నాడని తెలియగానే శ్రీపాదగారి రచయితమిత్రులు- 'ఉభయభాషల్లో క్షుణ్ణంగా పరిశ్రమించి, వాటిలోని పోకడలన్నిట్నీ ఆకళించుకున్న మీరు రాస్తున్నారంటే.. అదో భవ్యభారతం, నవ్యభారతం...' అని గడియారం శేషశాస్త్రి, 'హిందూదేశానికి హిమాలయం లాంటిది మహాభారతం.: నన్నయ, తిక్కనలు పరమార్థాన్ని తెల్లంచేసినప్పటికీ అదింకా గాసటబాసటగానే వుంది. ఇప్పుడు దానిమీద మీ చేయి పడ్తోందంటే దాన్ని ముద్దు పెట్టుకుంటున్నాను' అని వేలూరి శివరామశాస్త్రి, 'వేయి సంవత్సరాల తెలుగువారి కరువు దీనితో తీరుతుంది' అని తాపీ ధర్మారావు... ఇలా ప్రశంసలతో ముంచెత్తారు.

అందులో రవంత అతిశయోక్తి లేదని ఈ పుస్తకరాజం చదివాక అర్థమౌతుంది. ఈ రోజుల్లో తెలుగుభాషా పాండిత్యం వున్నవారు, పద్యాలను అర్థంచేసుకోగల్గినవాళ్ళు అరుదు. అలాంటివాళ్ళు కావ్యాల్లో ఏముందోనని బాధపడాల్సిన అవసరం లేకుండా చక్కటి వ్యావహారికభాషలో అందించారు శ్రీపాద. అందుకు తగ్గట్లే పుస్తకాన్ని చక్కగా ముద్రించారు విశాలాంధ్రావారు. పుస్తకప్రియులకు ఇది నిజంగా సంతోషదాయకం.

- లేఖాగుమ్మడి

(వ్యాసప్రోక్త విరాటపర్వం నర్తనశాల, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, వెల:60/- పేజీలు:142 , ప్రతులకు:విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలు)

పిట్టలేని లోకం

ప్రభు

నాగమ్మ పూలే

వెల:15/-, పేజీలు:18

ప్రతులకు :

ఎ.ప్రభాకర్

3-5, మధురానగర్,

కాకినాడ-4

కథాంజలి

(మూడవ భాగం)

వెల: అమూల్యం, పేజీలు: 119

ప్రతులకు :

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని-505, 184, కరీంనగర్ జిల్లా

ఫోన్:08729-258439



చిన్నారుల వ్యక్తిత్వ వికాస వ్యాసాలు

పిల్లలను చక్కగా పెంచేందుకు తగిన రచనలతో వెలువడే పత్రికలు తెలుగులో లేవు. ఇంగ్లీష్‌లో 'పేరెంటింగ్'లాంటి మాసపత్రికల్లో ఇలాంటి రచనలు కొన్నేళ్లుగా వస్తున్నాయి. కొన్ని తెలుగుపత్రికలు పిల్లల సంరక్షణకు సంబంధించి ఫీచర్లు నిర్వహిస్తుంటాయి. అడపాదడపా కొన్ని ఆర్టికల్స్ ప్రచురిస్తుంటాయి.

నేటి బాలలను రేపటిపౌరులుగా తీర్చిదిద్దాలంటే తల్లిదండ్రులు వారిపట్ల ఎక్కువ శ్రద్ధతోనూ, మెలకువతోనూ వ్యవహరించాల్సిందే. అందుకు ఎవరికివారు కామన్‌సెన్సును ఉపయోగించవచ్చు. పెద్దల సలహాలు స్వీకరించవచ్చు. వీటికి తోడు పిల్లల పెంపకానికి సంబంధించిన రచనలు చదవడంద్వారా ఆచరణీయమైన ప్రతిదీ అమలుచేయొచ్చు. తగిన ప్రయోజనం పొందవచ్చు.

అలాంటి రచనలకోసం వెదుక్కునేవారికి అనువైన పుస్తకం మల్లెమొగ్గలు - చిన్నారుల వ్యక్తిత్వ వికాస వ్యాసాలు. ఉపాధ్యాయినిగా ఉద్యోగం చేస్తున్న సుజనారామం ఓ వారపత్రికలో నిర్వహించిన ఫీచర్ ఇప్పుడిలా పుస్తక రూపంలో వచ్చింది. మొత్తం 57 వ్యాసాలు. పిల్లల్ని పెంచే పద్ధతులు చెబుతూ, తల్లిదండ్రులు పిల్లలతో ఇలా మెలిగితే బాగుంటుందన్నట్టుగా వివరించారు. అనేక అంశాలను చక్కగా విశ్లేషించారు.

నేటి సినిమాలు, మీడియా, యువతరాన్ని మాత్రమే కాక బాలల్ని సైతం విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి అని ఒక వ్యాసంలో చక్కగా వివరించారు. ఎటు చూసినా మీడియా పసివారి మనసులో తారట్లాడుతోంది. ఉదయం పదిగంటలనుండి రాత్రి పదకొండున్నర వరకూ కుటుంబసభ్యులంతా తమనుతాము మరచి, టీవీసీరియల్స్‌లో మునిగిపోతుండగా పిల్లలుకూడా పెద్దవారి అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. స్కూలునుంచి రాగానే బ్యాగ్ గిరాటేసి, టీవీలో వచ్చే కార్యక్రమాలకు అతుక్కుపోతున్నారు. 'ఈ గోల ఇంతటితో ఆగినా బాగుణ్ణు. సినిమాల్లోలా తమ జీవితాలు కొనసాగాలని ఆశలు పెంచుకుంటున్నారు'అని పేర్కొన్నారు. ఇది అందరికీ వర్తించే విషయం కాకపోవచ్చు. వర్తించేవారుమాత్రం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఆ విధంగా గడపటం జీవితానికి ఓ ప్రమాదసూచిక అని తెలుసుకుని, దినచర్యలో తగుమార్పులు చేసుకోవటం శ్రేయస్కరమని చెప్పకతప్పదు.

- శ్రీకృష్ణ వరప్రసాద్

(మల్లెమొగ్గలు చిన్నారుల వ్యక్తిత్వ వికాస వ్యాసాలు, రచయిత్రి: పెరుగు సుజనారామం, పుటలు:114, వెల:60/-, ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన భవన్, 4-1-435, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్- 500 001. విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని శాఖలు)

ఆకు పకోడి



కావలసిన పదార్థాలు

తోటకూర - 20 గ్రాములు

శనగపిండి - పావుకిలో

ఉల్లిపాయలు - 20 గ్రాములు

అల్లం, జీలకర్ర, పచ్చిమిర్చి, ఉప్పు,నూనె.

తయారు చేసే విధానం

తోటకూర కడిగి తడి ఆరబెట్టాలి. శనగపిండిలో తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, అల్లం కలపాలి. జీలకర్ర, ఉప్పు వేసి మెత్తని పిండిగా తయారుచెయ్యాలి. దీనిని కాగుతున్న నూనెలో చిదిమి వేయించాలి.

రుచి

కాలీఫ్లవర్ వడ

కావలసిన పదార్థాలు

కాలీఫ్లవర్ - రెండు

శనగపిండి - అరకిలో

పచ్చిమిర్చి - 50 గ్రాములు

ఉల్లిపాయలు, ఉప్పు, నూనె, అల్లం

తయారు చేసే విధానం

కాలీఫ్లవర్ బాగా తరగాలి. శనగపిండిలో కలపాలి. ఉల్లి తరుగును అందులో కలపాలి. పచ్చిమిర్చి పేస్టు, ఉప్పు, అల్లం కలిపి ముద్దకింద చెయ్యాలి. వడల్లాగా చేసి నూనెలో వేయించాలి.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్టుకార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : బి.మాధవి
చదువు : 10వ తరగతి
స్కూలు : ఎ.పి.ఆర్.ఎస్(బి.సి)గరల్స్ స్కూల్,
హాబీలు : పుస్తకాలు చదవడం, పాటలు పాడడం, పేదవారికి సాయం చేయడం.
లక్ష్యం: డాక్టర్ అవడం
చిరునామా : బి.మాధవి, హౌస్ నం: 16-1-434, కుర్మబస్తీ, సైదాబాద్, హైదరాబాద్.

పేరు : మల్కి హర్షవర్ధన్‌రెడ్డి
వయసు : 10 సం॥
చదువు: 5వ తరగతి
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
హాబీలు: ప్రజాశక్తి చదవడం.
లక్ష్యం: టీచర్ అవడం
చిరునామా : ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, సన్నాఫ్ మల్లారెడ్డి, ఓలాపల్లి (పోస్టు), మద్దూర్ (మం), వరంగల్ జిల్లా.

పేరు : ఎన్.వెంకటేష్
చదువు: 9వ తరగతి
స్కూలు: చైతన్య ఇంగ్లీష్ & తెలుగు మీడియం స్కూల్
హాబీలు: ప్రజాశక్తి చదవడం, క్యారమ్స్ ఆడడం.
లక్ష్యం: లాయర్ అవడం
చిరునామా : ఎన్.వెంకటేష్, సన్నాఫ్ శ్రీనివాసులు, డోర్ నం:13/168సి, జడ్.పి హైస్కూల్ ఎదురుగా, వేంపల్లె, కడప జిల్లా.

పేరు : దాలూరు వినీష
వయసు : 7 సం॥
చదువు: 1వ తరగతి
స్కూలు: శ్రీ చైతన్య విద్యానికేతన్
హాబీలు: చదవడం, పాటలు పాడడం.
లక్ష్యం: ఇంగ్లీష్ లెక్చరర్ అవడం
చిరునామా : డి.వినీష, డాటరాఫ్ ప్రసాదరావు, సాయినగర్ కాలనీ, బొబ్బిలి (పోస్టు & మం), విజయనగరం జిల్లా.

పేరు : పసుపుల అరుణ్‌కుమార్
వయసు : 13 సం॥
చదువు: 8వ తరగతి
స్కూలు: సెయింట్ ఆగ్నస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
హాబీలు: క్రికెట్ ఆడడం, పుస్తకాలు చదవడం, కార్టూన్లు చూడడం.
లక్ష్యం: కలెక్టర్ అవడం
చిరునామా : పి.అరుణ్‌కుమార్, సన్నాఫ్ కళానందం, మిరాసిపల్లి, కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ జిల్లా.

పేరు : పి.హబీబ్‌ఖాన్
వయసు : 16 సం॥
చదువు: 10వ తరగతి
స్కూలు: గవర్నమెంటు హైస్కూల్
హాబీలు: ప్రజాశక్తి, పుస్తకాలు చదవడం, వాలీబాల్ ఆడడం.
లక్ష్యం: సబ్‌ఇన్‌స్పెక్టర్ అవడం
చిరునామా : పి.హబీబ్‌ఖాన్, సన్నాఫ్ పఠాన్‌మాబు, నందికొట్కూరు (పోస్టు & మం), కర్నూలు జిల్లా.

పేరు : షేక్ రఫీ
వయసు : 15 సం॥
చదువు: 9వ తరగతి
స్కూలు: ఎ.పి.యు.ఆర్ స్కూల్, గుంటూరు.
హాబీలు: బుక్స్ చదవడం, డాన్స్ చేయడం.
లక్ష్యం: ఇంజనీర్ అవడం
చిరునామా : షేక్ రఫీ, వడ్లమూడి (పోస్టు), చేబ్రోలు (మం), గుంటూరు జిల్లా. 522 213.

పేరు : పర్మాల భరత్
వయసు : 10 సం॥
చదువు: 6వ తరగతి
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
హాబీలు: క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి చదవడం.
లక్ష్యం: టీచర్ అవడం
చిరునామా : పి.భరత్, సన్నాఫ్ కృష్ణారెడ్డి, సిద్ధన్నపేట (గ్రా), నంగునూర్ (మం), మెదక్ జిల్లా. 502 280.